


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శుక్రవారం 29 ఆగష్టు 2025 పేజీలు 8


## ప్రతిరైతుకు యూరియా అందజేస్తాం

**- యూరియా పంపిణీ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**
**- ఎవరు ఆందోళన చెందవద్దు**
**- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** జిల్లాలో వ్యవసాయ పంటలను పండిస్తున్న ప్రతిరైతుకు యూరియా బస్తాలను అందజేయడం జరుగుతుందని, రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. గురువారం మిడ్జిల్ మండలకేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా యూరియా సరఫరాను కలెక్టర్ విజయేందిర బోయి తనిఖీ చేశారు. యూరియా స్టాక్ రికార్డులను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని రైతులందరికీ యూరియా బస్తాలను పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అపోహలను నమ్మి రైతులు ఆందోళన చెందవద్దని తెలిపారు. గురువారం వర్షం తగ్గుముఖం పట్టడం వల్ల ఒకేసారి రైతులందరూ కార్యాలయానికి చేరుకున్నారని, యూరియా బస్తాలు దొరికే పరిస్థితి లేదంటూ అపోహాలు నమ్మవద్దని అన్నారు. రానున్న రోజులలో యూరియా ర్యాక్‌ల స్టాక్ సరఫరా ననుసరించి యూరి యా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. మిడ్జిల్ మండల కేంద్రంలో జడ్.పి. ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాల ప్రహరీలోపల ఆవరణలో చెత్త చెదారం చూసి కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణలో చెత్తను వెంటనే తొలగించాలని పంచాయతీ కార్యదర్శిని కలెక్టర్ ఆదేశించారు. మధ్యాహ్న భోజనం పరిశీలించి మెనూ ప్రకారం భోజ నం అందించాలని ఆదేశించారు. డైనింగ్ రూం పరిశీలించారు. డైనింగ్ రూంలో ఫర్నిచర్ ఉండడం చూసి వెంటనే తొలగించి డైనింగ్ రూంను ఉప యోగించుకోవాలని ఆదేశించారు. పాఠశాలలో అదనపు టాయిలెట్‌లు ఏర్పాటు ప్రతిపాదనలు పంపించాలని పరిశీలించి తగు చర్య తీసుకుంటామని తెలిపారు మిడ్జిల్ మండలం వాడి యాల స్టేజి సమీపంలో టి.ఆర్.ఆర్.పంక్షన్ హాల్‌లో మండల విద్యా వనరుల కేంద్రం ద్వారా ఏర్పాటు చేసిన మండల స్థాయి బోధనాభ్యాసన సామాగ్రి మేళాను కలెక్టర్ సందర్శించారు. మేళాలో మండలంలోని 28 పాఠశాలలు పాల్గొని ఉపాధ్యాయులు వివిధ సబ్జెక్ట్ లకు సంబంధించి టి.ఎల్.ఎం బోధనాభ్యాసన సామాగ్రి ప్రదర్శనను తిలకించి అభినందించారు. ప్రతి పాఠశాలలో టి.ఎల్.ఎం ద్వారా విద్యార్థులకు అర్థం అయ్యేరీతిలో బోధన గావించాలని సూచించారు. ఎం.పి.డి.ఓ గీతాంజలి, తహశీల్దార్ పులి రాజు, మండల వ్యవసాయ అధికారి సిద్ధార్థ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సీఈవో బాల్ రెడ్డి పాల్గొన్నారు

## విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి పూర్తి చేసి టీసీ తీసుకోని వారిని గుర్తించి వారి వివరాలు కనుక్కొని, వారు ఉన్నత విద్యను కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టర్ గోపాల్పేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గత ఏడాది పదో తరగతి ఫలితాలు రిపోర్టును పరిశీలించి, ఈ ఏడాది వెనుకబడిన విద్యార్థులకు మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారని అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పదో తరగతి విద్యార్థులు వంద శాతం పాస్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి పూర్తి చేసి టీసీ తీసుకోని వారిని గుర్తించి వారి వివరాలు కనుక్కొని, వారు ఉన్నత విద్యను కొనసాగించే



విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి వారి సామర్థ్యాలను పెంపొందించాలని సూచించారు. గతేడాది కంటే ఈ విద్యా సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ప్రధానంగా గణితం పై దృష్టి సారించాలని విద్యార్థులకు మెలకువలు నేర్పించాలని చెప్పారు. పీఎం శ్రీ పథకం కింద పాఠశాలలో నిర్మించ తలపెట్టిన సైన్స్ ల్యాబ్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. స్లాబ్ వేసి వదిలి వేయడంతో పెండింగ్లో



ఉన్న పనులను పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా పీఎం శ్రీ పథకం కింద పాఠశాలకు మంజూరైన మ్యూజిక్ బ్యాండ్ పరికరాలను కలెక్టర్ పరిశీలించి వాటిని వినియోగంలోకి తెచ్చేందుకు కావలసిన శిక్షణను సంబంధిత సిబ్బంది నేర్చుకుని విద్యార్థులకు నేర్పించాలని సూచించారు.

***డెంగీ పరీక్షల సంఖ్య పెంచాలి..*** గోపాల్పేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి.. ఆస్పత్రిలో ఓ పి డి, ఈ డి డి రిజిస్టర్లను తనిఖీ చేశారు. నిత్యం ఆసుపత్రికి జ్వరంతో బాధపడుతూ ఎంతమంది వస్తున్నారని వివరాలను అడిగి తెలుసుకున్నారు. జ్వరంతో బాధపడుతూ ఆసుపత్రికి వచ్చే వారందరికీ డెంగ్యూ టెస్టులు తప్పకుండా చేయాలని ఆదేశించారు.

మిగతా 2లో

## రామగిరి రఘుపతిపేట రహదారిపై వరద నీటి పరిశీలన

**- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



**తెలకపల్లి మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని రామగిరి రఘుపతిపేట రోడ్డుపై ప్రవహిస్తున్న వరద నీటిని నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులతో కలిసి పరిశీలించారు. భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా తెలకపల్లి మండలం రామగిరి కల్వకుర్తి మండలం రఘుపతిపేట గ్రామాలకు వెళ్లే రోడ్డు మీదకు వరద నీరు చేయడంతో ప్రజల రాకపోకలను పూర్తిగా నిరోధించాలన్నారు. 24 గంటలు పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వంతెన నిర్మాణ పనులను ప్రమాణాలు పాటించి నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశిం చారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ వర్షాలు కొనసాగుతున్న సమయంలో ఎలాంటి నిర్లక్ష్యం చూపకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

మిగతా 2లో

## ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభం కానీ వాటిని రద్దు చేయండి

**- విద్యార్థులతో ముచ్చటించిన కలెక్టర్**
**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**నర్వ మేజర్‌న్యూస్:** ఇసుక కొరతను అధిగమించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. వర్షాలు పడక ముందే ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించాల్సి ఉండేదని, కానీ ఇప్పుడు వర్షాలు కురుస్తుండటంతో నిర్మాణాలకు ఆటంకంగా మారుతుందన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ నర్వ మండలంలోని రాంపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించారు. నిర్మాణం ఇంకా బేస్ మెంట్ దశలోనే ఉండటం చూసి వెంటనే మిగతా నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని లబ్ధిదారురాలికి సూచించారు. ఇసుక లేకవడంతో నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదని, గ్రామంలో మిగతా ఇండ్ల నిర్మాణాలకు కూడా ఇదే సమస్య ఉందని

మిగతా 2లో




## ముసాయిదా ఓటర్ జాబితాలో సవరణలు 30 తేది వరకు అవకాశం : గ్రామపంచాయతీ శ్రీనివాసరావు




**ధన్వాడ మేజర్‌న్యూస్:** ముసాయిదా ఓటరు జాబితానేడు గ్రామ పంచాయతీ కార్యాలయందగ్గర ప్రచురించమైనది. 30వ తేది వరకు అభ్యంతరాల స్వీకరణకు గడువు వ్రాత పూర్వకంగా ఇవ్వవచ్చు అని గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీఓ గ్రామ ప్రజలు పాల్గొనడమైనది

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇండ్లు త్వరగా నిర్మించుకోవాలి



**ధన్వాడ మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం లో ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారులతో ఎంపీడీఓ మరియు ఇందిరమ్మ కమిటి సభ్యులు ఇళ్ల నిర్మాణములు త్వరిత గతిన పూర్తి చేయాలని అవగాహన సమావేశం ఏర్పాటు చేయడమైనది

## భక్తి శ్రద్ధలతో విఘ్నాధిపతికి పూజలు



**కృష్ణ మేజర్‌న్యూస్:** మండలంలోని కున్సిలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో వినాయక చవితి సందర్భంగా ప్రతిష్ఠించిన లంబోదరుడికి రెండువ రోజు గురువారం భక్తి శ్రద్ధలతో ప్రత్యేకపూజలు నిర్వహించి, నైవేద్యాలు సమర్పించారు. వర్షాలు సకాలంలో కురిసి పంటలు సమృద్ధిగా పండాలన్ని దర్శించుకున్నారు. ఆనంతరం గ్రామ ప్రజలందరికీ అష్టైశ్వర్యాలు సిద్ధించి ఆయురారోగ్యాలతో ఉండాలని మొక్కులు తీర్చుకున్ని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు, కమిటీ సభ్యులు, చిన్నారులు, యువకులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## గాంధీభవన్‌లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ సూచన మేరకు అందుబాటులో ప్రజా ప్రతినిధుల కార్యక్రమం నిర్వహించారు. గురువారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించారు, ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధించిన శాఖ అధికారులతో మాట్లాడారు, ఆయన వెంట సురేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వం అందించే యూరియా కావాలంటే రైతు రావాలి

### - యూరియా కోసం వృద్ధుడి కష్టాలు



**ఐజ మేజర్ న్యూస్:** ఐజ సింగిల్ విండో వద్ద యూరియా కోసం వృద్ధ రైతు గురువారం పడిన పాట్లు పలువురిని కదిలించాయి. పట్టాదారు పాస్ బుక్కులో పేరున్న రైతు మాత్రమే రావాలని నిబంధనతో నడవలేని స్థితిలో ఉన్న ఆ రైతు స్టాండ్ సహాయంతో సింగిల్ విండో కార్యాలయానికి వచ్చారు, ఇది గమనించిన పోలీసులు అతడిని కౌంటర్ వద్దకు తీసుకెళ్లి యూరియా టోకెన్ ఇప్పించి, అందరికన్నా ముందుగా యూరియాని ఇవ్వాలని అందించారు అనంతరం జాగ్రత్తగా ఇంటికి వెళ్లాలని సూచించారు.

## గ్రామపంచాయతీ ఎన్నికలకోసం ఫోటో ఓటర్ల పట్టిక డ్రాఫ్స్ ప్రక్రియను విజయవంతం చేసుకోండి

**మదనాపురం మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల నోటిఫికేషన్ (సంఖ్య 548/%ు+ూజుజ-ూా=%/2025, తేదీ 26.08.2025) ప్రకారం, మరియు జిల్లా కలెక్టర్ వనపర్తి ఆదేశానూసారం గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం ఫోటో ఓటర్ల పట్టిక మరియు డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ల జాబితా సంబంధిత గ్రామపంచాయతీలలో పబ్లికేషన్ చేయబడింది. ఇట్టి పబ్లికేషన్లు ఓటర్ జాబితా వార్డుల వారిగా మార్పులు చేర్పులు మరియు అభ్యంతర ములు తేదీ:28.08. 2025 నుండి 30.08.2025 వరకు సంబంధిత గ్రామపంచాయతీ కార్యాల యంలో సమర్పించవలసిందిగా మదనాపురం ఎంపీడీవో ప్రసన్నకుమారి తెలిపారు.

## ప్రైవేట్ బస్సును ఢీకొన్న లారీ, ఒకరి మృతి, పలువురికి గాయాలు




**అలంపూర్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం జింకలపల్లి స్టేజి సమీపంలో బెంగళూరు నుండి హైదరాబాద్ వెళ్తున్న జగన్ ట్రావెల్స్ కు సంబందించిన బస్సు మూత్ర విసర్జన కోసం సైడ్ కి ఆపడంతో వెనుక నుండి ఢీ కొట్టిన లారీ బస్సులో బ్యాక్ సీట్లో ప్రయాణం చేస్తున్న అత్తాపూర్ కు చెందిన ధీరజ్ అనే వ్యక్తి మృతి, పలువురు గాయపడ్డారు, గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. బస్సులో మొత్తం 30 మంది ప్రయాణికులు ఉన్నారు.

## ప్రభుత్వం యూరియా కొరత లేకుండా చూడాలి.!

### పంటల ఎదుగుదలలో ప్రధాన పాత్ర పోషిస్తుంది యూరియా



**కేడిదొడ్డి మేజర్ న్యూస్:** మండలంలో యూరియా కొరత తీవ్రంగా ఉందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గాజుల కృష్ణ గురువారం ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పంట పొలాలకు యూరియా అత్యవసరంగా మారిందని, కానీ ప్రభుత్వం సరఫరా చేయడంలో విఫలమైందని ఆరోపించారు. యూరియా కోసం రైతులు గంటల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని, వెంటనే ప్రభుత్వం స్పందించి యూరియాను అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

## జిల్లా బిసి సంక్షేమ అధికారి బాధ్యతలు స్వీకరించిన సయ్యద్ అక్బర్ పాషా

**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా నూతన జిల్లా బిసి సంక్షేమ అధికారిగా సయ్యద్ అక్బర్ పాషా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు సూర్యాపేట జిల్లాలో బి.సి సంక్షేమ కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ అధికారిగా విధులు నిర్వహించిన ఆయనకు పదోన్నతి లభించడంతో గద్వాల జిల్లాకు బదిలీ అయినట్లు తెలిపారు. సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకోవడం జరిగింది.

## ఘనంగా రెండో రోజు మొదలైన వినాయకుడు పూజలు



**ఐజ మేజర్‌న్యూస్:** అందరిజీవితాల్లో విఘ్నాలు తొలగించే వినాయకుడిగా అందరిచేత పూజలు అందుకుంటున్న గణనాథుడు. జోగు లాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణంలోని కాకతీయ పాఠశాలలో కొలువైన వినాయకునికి విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పూజలు నిర్వహించారు. ఈ వినాయక చవితి తొమ్మిది రోజులు లేక 11 రోజులు, నిర్వహించి గొప్ప పండుగగా అందరు కుల మతాల ఖతీతంగా ఆనందంగా జరుపుకోవడం ఆనందించదగ్గ విషయం. స్కూల్ విద్యార్థులతో పాటు పరిసర ప్రాంతాల భక్తులు అధికంగా పాల్గొని ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఫర్టిలైజర్ షాపులను ఆకస్మికంగా తనిఖీలు

**మద్దూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులను రాష్ట్ర ఎన్ఫోర్స్ మెంట్ ఆఫీసర్లు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.మండలంలో యూరియా అందుబాటులో లేనట్లు ఉదయం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న నేపథ్యంలో .విషయం తెలిసిన ఇన్ స్పెక్టర్ ఆఫ్ హైదరాబాద్ యూనిట్ రవీందర్, తహసీల్దార్ రాజశేఖర్ పీఏసీఎస్ కేంద్రాన్ని సందర్శించి స్టాక్ ను,సరఫరాను పరిశీలించారు.యూరియాకు సంబంధించిన వార్తలు వైరల్ వాస్తవాలు అడిగి తెలుసుకున్నారు. సుమారు 360 మంది రైతులు యూరియా కోసం తరలి వచ్చారని. మొత్తం 600 సంచులు పీఏసీఎస్ వద్ద అందుబాటులో ఉండగా, అందులో 300 మంది రైతులకు తలా 2 సంచుల యూరియాను పంపిణీ చేశామని తెలిపారు. కాగా 60 మంది రైతులకు టోకెన్లు జారీ చేశామని వారికి నేడు కొత్త స్టాక్ వచ్చిన వెంటనే పంపిణీ చేస్తామని తెలిపారు.అనంతరం ఆఫీసర్లు మండల కేంద్రంలోని పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. తనిఖీల్లో రాఘవేంద్ర ఫర్టిలైజర్స్ షాప్ లో 14 సంచుల యూరియా పాస్ మెషిన్ రికార్డుకు, నిల్వ స్టాక్‌కు తేడా ఉన్నట్లు గుర్తించారు, రూ. 3,731- విలువైన స్టాక్‌ను సీజ్ చేసి 6(%ూ%) కేసు బుక్ చేసినట్టు మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ తెలిపారు.

## విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

రాట్ పరీక్షల సంఖ్య పెంచాలని సిబ్బందికి సూచించారు. డెంగీ పాజిటివ్ కేసు నమోదు అయిన వారి చికిత్స గురించి, వారి ప్రాంతాల్లో తీసుకుంటున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. డెంగీ నమోదైన పరిసరాల్లో యాంటీ లార్వా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గోపాల్పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో డయాబెటిస్ నిర్ధారణమైన రోగులందరికీ అభా కార్డులు జనరేట్ చేయాలని, ఈ విషయంలో నిర్లక్ష్యం వహించడానికి వీల్లేదని చెప్పారు. అదేవిధంగా పిఎస్‌సిలో ప్రసవాల సంఖ్య మెరుగు పరచాలని కలెక్టర్ సూచించారు. నిత్యంవైద్యులు రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఆస్పత్రిలో కుక్క కాటు, పాముకాటు, డెంగీ వ్యాధికి సంబంధించిన మందులు అందుబాటులో ఉన్నాయా లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

***యూరియా విక్రయాలను జాగ్రత్తగా పర్యవేక్షించాలి*** గోపాల్పేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. యూరియా విక్రయాలను వ్యవసాయ అధికారులు జాగ్రత్తగా పర్యవేక్షించాలని సూచించారు. క్యూలైన్లో నిలబడిన రైతుల్లో ఇదివరకే 30 పైగా సంచులు తీసుకుని వెళ్లిన వారు ఎవరైనా ఉంటే తనిఖీ చేసి వారిని పంపించేసేయాలని సూచించారు. అదేవిధంగా, ప్రైవేటు డీలర్ల వద్ద ఉన్న స్టాక్ కు సంబంధించిన వివరాలను బోర్డులో పెట్టాలని సూచించారు. అందుకు సంబంధించిన బోర్డు అక్కడే ఉండడంతో దానిలో ప్రైవేటు డీలర్ల వద్ద యున్న యూరియా వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ యూరియా కోసం వచ్చి అక్కడ నిలుచున్న రైతులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్, తహసిల్దార్ పాండు నాయక్, మండల విద్యాధికారి, ఇతర అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు

## రహదారిపై వరద నీటి పరిశీలన

(మొదటిపేజీ తరువాయి)

భారీ వర్షాల కారణంగా నీటిమునిగే తక్కువ ప్రదేశాలు, వంతెనలు, వాగులు, చెరువులు వంటి నీటిమునిగే ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా జాగ్రత్త వహించాలన్నారు. జిల్లాలోని మండల, గ్రామ స్థాయి అధికార యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రజల నుండి వచ్చే సమాచారం పై వెంటనే స్పందించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వాతావరణ శాఖ ముందస్తు ఇస్తున్న సమాచారం ప్రకారం ప్రజలు, యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కలెక్టర్ వెంట తెలకపల్లి తహసిల్దార్ జాకీర్ అలీ, ఎంపీడీవో శ్రీనివాసులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభం కానీ వాటిని రద్దు చేయండి

(మొదటిపేజీ తరువాయి)

లబ్ధిదారులు కలెక్టర్‌కు తెలపగా.. ఇసుక సమస్య ఎందుకు ఏర్పడిందని తహసిల్దార్ మల్లారెడ్డిని కలెక్టర్ ప్రశ్నించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా మక్తల్, మాగనూరు ఇసుక రీచ్‌లనుంచి ఇసుక ను తరలించడం వీలు కావడం లేదని, రాంపూర్ గ్రామానికే కాకుండా మం డలంలో మిగతా గ్రామాలలో ఇదే పరిస్థితి ఉందని తహసిల్దార్ తెలిపారు. ఇండ్లు మంజూరైన వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించి ఉంటే ఇప్పుడు ఈ పరిస్థితి ఉండేది కాదని కలెక్టర్ ఒకింత అసహనం వ్యక్తం చేశారు. ప్రస్తుతం అందుబాటులో ఎక్కడైనా ఇసుక ఉంటే నర్వ మండల కేంద్రంలో ఒకచోట డంప్ చేసి అవసరాన్ని బట్టి ఆయా గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుకను సరఫరా చేయాలని ఆమె సూచించారు. మండలానికి మొత్తం ఎన్ని ఇండ్లు మంజూరు అయ్యాయని, ప్రస్తుత పరిస్థితి ఏమిటని ఎంపీడీఓ శ్రీనివాస్ ను ప్రశ్నించగా, మొత్తం 308 ఇండ్లు మంజూరు కాగా, వాటిలో 130 ఇండ్లు గ్రౌండింగ్ అయ్యాయని, నిర్మాణాలలో మండలం మొత్తం 21 శాతం నమోదు ఉందని ఎంపీడీవో తెలిపారు. మండలంలో దాదాపు 70 ఇండ్ల నిర్మాణాలు ప్రారంభమే కాలేదని చెప్పడంతో అలాంటి వాటిని రద్దు చేయాలని కలెక్టర్ సూచించారు. పైలెట్ గ్రామమైన బెక్కరపల్లిలో ఇండ్ల నిర్మాణాలు చురుగ్గా కొనసాగుతున్నాయని ఎంపీడీఓ తెలపడంతో మిగతా గ్రామాలలో కూడా లబ్ధిదారులు తొందరగా ఇండ్లు నిర్మించుకునేలా వారిని ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో రూ.11 లక్షల వ్యయంతో కొనసాగుతున్న భవిత కేంద్ర నిర్మాణ పనులను పరిశీలించారు. ఆ పాఠశాల విద్యార్థులతో ముచ్చటించారు. యూనిఫామ్‌లు అందరికి వచ్చాయా? మధ్యాహ్న భోజనం బాగుంటుందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కాగా పాఠశాల అప్ గ్రేడ్ అయినా కూడా పూర్తి స్థాయిలో ఉపాధ్యాయుల భర్తీ లేదని, 62 మంది విద్యార్థుల సంఖ్యకు కేవలం ముగ్గురే ఉపాధ్యాయులం ఉన్నామని, అందులో ఒక ఉపాధ్యాయిని మెటర్నటీ సెలవులో ఉందని పాఠశాల ఉపాధ్యాయుడు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, స్పందించిన ఆమె డిఇఓ తో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఆ తర్వాత పాఠశాల ఆవరణలోనే ఉన్న అంగన్ వాడీ కేంద్రానికి వెళ్లిన కలెక్టర్ కేంద్రంలో చిన్నారులు గర్భిణీలు, బాలింతల వివరాలను తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు కుర్చీలు లేకపోవడం చూసిటీచర్‌ను అడిగారు. భవనం చాలాచిన్నగా ఉందని కుర్చీలు రాలేదని, గ్రామ జనాభా, చిన్నారుల సంఖ్యకు అనుగుణంగా గ్రామానికి అదనంగా మరో అంగన్‌వాడీ కేంద్రాన్ని మంజూరు చేయాలని ఆ టీచర్ కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. కేంద్రంలో ఉన్న చిన్నారుల అభ్యాసన సామర్థ్యాన్ని కలెక్టర్ పరిశీలించి అభినందించారు. తహసిల్దార్ మల్లారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, హౌసింగ్ ఏఈ, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సాతాపూర్‌లో హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన సదస్సు
### - విద్యార్థుల్లో చైతన్యం కల్పించిన వైఆర్‌జి కేర్ సంస్థ



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్ :** మండలంలోని సాతాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం వైఆర్‌జికేర్ సంస్థ ఆధ్వర్యంలో హెచ్ఐవి, ఎయిడ్స్, క్షయ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో %=+% కేర్ సంస్థ జోనల్ సూపర్వైజర్ కృష్ణ సార్ పాల్గొని మాట్లాడుతూ ప్రతిఒక్కరూ హెచ్ఐవి పరీక్ష చేయించుకోవాలని తెలిపారు. హెచ్ఐవి వ్యాధి ఎలాంటి మార్గాల ద్వారా సోకుతుంది, ఎలాంటి పరిస్థితుల్లో సోకదు, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటి, హెచ్ఐవి సోకిన తర్వాత చేయాల్సిన చర్యలు ఏమిటి, బాధితుల పట్ల సమాజం ఎలా వ్యవహరించాలి వంటి అంశాలను విద్యార్థులకు వివరించారు. హెచ్ఐవి సోకే ప్రమాదంలో ఉన్నవారికి అవగాహన కార్యక్రమాలు, బాధితులకు ఏఆర్‌టి మందుల పంపిణీ, క్రమం తప్పకుండా రక్తపరీక్షలు చేయించడం వంటి సేవలు వైఆర్‌జికేర్ సంస్థ అందిస్తోందని తెలిపారు. అదనంగా హెచ్ఐవి ఎయిడ్స్ నివారణ చట్టం %-% 2017 గురించి, అలాగేటోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1097 గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ నాగేశ్వరి, ఉపాధ్యాయ బృందం, సిఎల్ డబ్ల్యూ నాగరాజు పాల్గొన్నారు.

## మొరం తరలింపు ఆగేనా



**తెలకపల్లి మేజర్‌న్యూస్:** మండలంలోని వివిధ చోట్ల నుంచి మొరం తరలింపు ఆగేనా అంటూప్రజలు వాపోతున్నారు, అక్రమంగా మొరం తరలింపు జరుగుతుండగా అడ్డుకట్ట పడకపోవడం శోచనీయకరంగా మారింది, అధికారులు నిమ్మకు నేరెత్తినట్టు వ్యవహరిస్తుండడంతో కొంతమంది స్వార్థపరులు గుట్టలను గుల్ల చేస్తున్నారు, వివిధ ప్రాంతాలకు మొరం తరలించి సొమ్ము చేసుకుంటున్నారు, మండల వ్యాప్తంగా లక్నారం, పెద్దపల్లి, రామగిరి తదితర గ్రామాల్లోని గుట్టలు ఎక్కడికి అక్కడ కరిగిపోతున్నాయి, అక్రమ మొరం తరలింపు పై అధికారులకు ప్రజలు ఫిర్యాదులు చేస్తున్న తమకేమీ పట్టనట్టు పోతున్నారు, కొంతమంది అధికారులకు లంచాలు ముడుతుండడంతో మొరం వ్యాపారుల పబ్బం గడుస్తుంది, దందా యధా విధంగా కొనసాగుతుంది, ఉదయం నుంచి రాత్రి దాకా ట్రిప్పర్లు, ట్రాక్టర్లు గుట్టల నుంచి మొరమట్టిని వివిధ గ్రామాలకు తరలించి అమ్ముకుంటున్నారు, ఒక్కో ట్రిప్పర్ మొరమట్టి నాలుగు నుంచి 4500 రూపాయల వరకు అమ్ముకుంటున్నారు, అధికారులు ఇప్పటికైనా స్పందించి అక్రమంగా తరలిస్తున్న మొరం మట్టి నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## రామ్‌రెడ్డిపల్లిలో ఘనంగా వినాయక చవితి



**తెలకపల్లి మేజర్‌న్యూస్:** వినాయకచవితి పండుగను బుధవారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు, గ్రామాలలో వినాయక యువజన భక్త బృందాలు ఆధ్వర్యంలో కూడల వద్ద మండపాలు ఏర్పాటు చేసి విద్యుత్ లైట్లు ఏర్పాటు అలంకరణలతో తీర్చిదిద్దారు, ఆయా మండపాల్లో వినాయక విగ్రహాలను కొలువు తీర్చారు, పూజల అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేస్తున్నారు, వినాయక ఉత్సవాల నవరాత్రులు భక్తిశ్రద్ధలతో చేపట్టారు. రా%శీ%రెడ్డిపల్లిలో చెన్నకేశవ యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఆర్యవైశ్య కుటుంబాలకు అండగా ఉప్పల



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని ఆర్యవైశ్య కుటుంబాలకు ఉప్పల చాటబుల్ ట్రస్ట్ అధినేత, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ అండగా నిలిచారు. నిరుపేద కుటుంబాలకు చెందిన శివ వసంత స్వామి గుప్తా, వేముల పార్వతమ్మ అనే ఇద్దరు ఆర్యవైశ్యుల ఇంటి నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గురువారం స్లాబ్ వేయడం జరిగింది. ఇంటి నిర్మాణానికి సహకరించిన ఉప్పల వెంకటేష్ కు ఇరు కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజవర్గంలోని పేద ప్రజలకు తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తూ ఆదుకుంటున్నట్లు ఉప్పల వెంకటేష్ పేర్కొన్నారు.

# కామ్రేడ్ విజయలక్ష్మి డి. వెంకట్ రెడ్డి సేవలు మరవలేనివి
### - ఎమ్మెల్సీ ప్రజాకవి గోరటి వెంకన్న

**కల్వకుర్తి మేజర్ న్యూస్.** కామ్రేడ్ విజయలక్ష్మి డి. వెంకట్ రెడ్డి సేవలు మరవలేనివని ఎమ్మెల్సీ ప్రజాకవి గోరటి వెంకన్న. అన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లా సిపిఎం పార్టీ మాజీ నాయకులు కామ్రేడ్ దేశం వెంకట్ రెడ్డి, ఆయన సతీమణి కామ్రేడ్ విజయలక్ష్మి సంతాప సభ గురువారం కల్వకుర్తి పట్టణంలోని టీఎస్ యుటిఎఫ్ భవనంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా కవి ఎమ్మెల్సీ గోరటి వెంకన్న పాల్గొని ప్రసంగిస్తూ కామ్రేడ్ డి. వెంకట్ రెడ్డి దంపతులు సిపిఎం పార్టీ కోసం పేద ప్రజల అభ్యున్నతి కోసం చేసిన కృషి అనిర్వచనీయమన్నారు, దళిత సామాజిక వర్గానికి చెందిన దాదాపు 200 మందిని ప్రభుత్వ ఉద్యోగాలు పొంది సగరువంగా బ్రతుకుతున్నామంటే ఆయన పేద ప్రజల కోసం పేద విద్యార్థుల కోసం చేసిన కృషి అని అన్నారు. విద్యార్థుల కు సైన్సు, మూఢనమ్మకాలు, రాజకీయ విద్య వీటి పట్ల అవగాహన కల్పిస్తూ అనేక విద్య గోస్టులు నిర్వహించారన్నారు, సిపిఎం పార్టీ గొప్ప సిద్ధాంతం అని నమ్మి వర్గ రహిత కులమత తారతమ్యాలు లేని సిపిఎం పార్టీ సరైన మార్గమని భావించి ఉన్నత వర్గంలో పుట్టినప్పటికీ ఆయన గెజిటెడ్ హెడ్మాస్టర్ ఉద్యోగానికి రాజీనామా చేసి కమ్యూనిస్టు పార్టీలో కొనసాగారన్నారు, అనేక గ్రామాలలో భూసదస్సులు నిర్వహించారని సీలింగ్ భూములు గైరానుభూములు భూమిలేని పేదలకు పంపిణీ చేయించారన్నారు, దానికి ఆయన సతీమణి విజయలక్ష్మి సహకారం చాలా గొప్పదని ఆమె కూడా ఉమ్మడి జిల్లా అఖిలభారత మహిళా సంఘం లో ఉపాధ్యాక్షురాలుగా పనిచేస్తూ పార్టీకి సేవ చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు ,వివిధ ప్రజా సంఘాల నాయకులు సిపిఎం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఆమెకు ఘనంగా నివాళులర్పించారు.



**విద్యుత్ అమరవీరులకు శ్రద్ధాంజలి...** సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కల్వకుర్తిలోని పాలమూరు చౌరస్తాలో విద్యుత్ పోరాట అమరవీరులకు ఎమ్మెల్సీ గోరటి వెంకన్న పూలమాలవేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పాలమూరు జిల్లా కార్యదర్శి ఏ. రాములు మాట్లాడుతూ 2000 సంవత్సరం ఆగస్టు 28వ తేదీన విద్యుత్తు మీటర్లకు వ్యతిరేకంగా విద్యుత్ చార్జీలు తగ్గించాలని, విద్యుత్ సంస్థను ప్రైవేటుకరించకూడదని ఆగస్టు 28- 2000 సంవత్సరంలో చలో సెక్రటేరియట్ పిలుపు ఇవ్వగా బషీర్బాగ్ లో జరిగిన ఈ పోరాటాన్ని అణచివేసేందుకు ప్రభుత్వం కాల్పులు జరుపగా సిపిఎం పార్టీ కార్యకర్తలు రామకృష్ణ, విష్ణువర్ధన్, బాలస్వామి అమరులయ్యారని అన్నారు. ఆ పోరాట ఫలితంగానే ప్రభుత్వాలు విద్యుత్ చార్జీలు పెంచడానికి భయపడ్డాయన్నారు, రైతులకు ఉచిత విద్యుత్తు అందించటం, దీపం పథకం లాంటి పథకాలు ఆ పోరాట ఫలితమేనని అన్నారు. ఈ సందర్భంగా ఆనాడు అమరులైన విద్యుత్ పోరాట అమరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సి. ఆంజనేయులు, జిల్లా నాయకులు ఏపీ. మల్లయ్య, పరశురాములు, సి. బాల్ రెడ్డి, ,అబ్దుల్లా ఖాన్, సిపిఎం సీనియర్ నాయకులు ఆర్. రామ్ రెడ్డి, బాలస్వామి తూముకుంట భాస్కర్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రామార్జున్, సిపిఎం నాయకులు కిషోర్, జగన్, కృష్ణారెడ్డి, సిద్దయ్య, తాండ్ర శ్రీను .ఎల్. బక్కయ్య, సిపిఐ నాయకులు పరశురాములు, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు బాలయ్య, కృష్ణయ్య, రామకృష్ణారెడ్డి ,కృష్ణారెడ్డి ఖాదర్ పాషా తదితరులు ఉన్నారు.

# నల్లమల నుండి సినిమా రంగానికి ఎదగడం స్ఫూర్తిదాయకం
### - దర్శకుడు, నటుడు చిరుత బాలరాజుకు సన్మానం

**లింగాల, మేజర్‌న్యూస్:** కళ, కళాకారులకు పుట్టినిల్లు అయిన నల్లమల నుండి సినీ రంగానికి చిరుత బాలరాజు ఎదగడం అందరికీ స్ఫూర్తిదాయకమని పలువురు వక్తలు అన్నారు. వెండితెర,బుల్లి తెరల నటుడు, దర్శకుడు చిరుత బాలరాజుకు తన స్వగ్రామమైన అప్పాయిపల్లి, అంబటిపల్లి గ్రామాలలో సన్మానించారు. అప్పాయిపల్లిలో ముదిరాజ్ యువజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి సలేశ్వరం ఆధ్వర్యంలో అదే విధంగా జాతీయయువజన కాంగ్రెస్ డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ నేత్రత్వంలో వేరు వేరుగా జరిగిన కార్యక్రమంలో బాలరాజును సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరాటాలకు పురిటి గడ్డనే కాదు కళలకు ఒక గుమ్మం వంటిది నల్లమల ప్రాంతమని నిరూపిస్తూ చిరుత బాలరాజు సినిమా, టీవీ రంగాలలో నటుడిగా దర్శకుడిగా రాణిస్తూ అందరి మన్ననలు పొందుతూ నల్లమల ప్రాంత ఖ్యాతిని పెంచడం గర్వకారణమని అన్నారు. మండల పరిధిలోని అప్పాయిపల్లి ఏజెన్సీ ప్రాంతంలో కులవృత్తిని నమ్ముకుని జీవనం సాగించే నిరుపేద మత్స్యకార కుటుంబం నుంచి ఊహకు అందని రీతిలో తెలుగులో నటుడిగా వివిధ పాత్రలను పోషిస్తూ సిల్వర్ స్క్రీన్ పై వెలగడం ఆదర్శనీయమని అన్నారు. అంబటి పల్లిలో సగర సంఘంతో పాటు కాంగ్రెస్ నాయకులు అదేవిధంగా మండల కళాకారులు సన్మానిచారు. లిరిక్స్ రైటర్లు శివరాం, కవిరామ్ మహారాజ్ మాట్లాడుతూ తెలుగు జీ5లో స్ట్రీమ్మింగ్ అవుతున్న



మోతెవరి లవ్ స్టోరీ వెబ్ సిరీస్ వివిధ భాషల్లోని నెంబర్ వన్ ట్రెండింగ్ లో దుసుకుపోతున్న మోతేవరి లవ్ స్టోరీ లో కథ ను నడిపించే 70 ఏళ్ల వృద్ధుడు రాములు తాత పాత్రను చిరుత బాలరాజు అద్భుతమైన నటనతో ప్రేక్షకులను మెప్పించారని గుర్తుచేశారు. సినిమాలపై మక్కువతో సినీ,టివి రంగాలలో ప్రవేశించి సహాయ దర్శకుడిగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా రాణిస్తున్న బాలరాజు మరింత ఎదిగి తాను పుట్టి పెరిగిన ఈ ప్రాంతానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. సన్మాన గ్రహీత బాలరాజు మాట్లాడుతూ చేపలు పట్టే నిరుపేద మత్స్యకార కుటుంబం నుండి ఈ స్థాయికి రావడానికి చాలా కష్టపడ్డానని తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. పుట్టిన గడ్డపై మమకారంతో మాతృభూమి రుణం తీర్చుకోవడానికి నల్లమల ప్రాంతంలో సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు, వివిధ పార్టీలు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి : బిజెపి మండల అధ్యక్షులు ఆనంద్ రెడ్డి



**వంగూరు మేజర్ న్యూస్.** ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని మండల బిజెపి అధ్యక్షులు ఆనంద్ రెడ్డి జిల్లా బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు జానకి డిమాండ్ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలతో పాటు ఆరు గ్యారెంటీలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ గత సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మోసపూరిత హామీలను ఇచ్చి గద్దెనెక్కిందనీ అన్నారు. రెండు లక్షల రుణమాఫీఅమలు చేశామని చెప్పడం హాస్యాస్పదమన్నారు. కేవలం 50 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అయిందన్నారు. రెండు పంటలకు రైతులకు రావాల్సిన రైతు భరోసా డబ్బులు కాంగ్రెస్ ప్రభుత్వం ఎగ్గొట్టిందని ఎద్దేవా చేశారు. మహిళలకు నెలకు 2500 రెండువేల పింఛన్లకు బదులుగా నాలుగు వేలు కళ్యాణ లక్ష్మి డబ్బులతో పాటు తులం బంగారం ఇస్తా మని చెప్పి అమలు చేయకుండా మోసం చేస్తుందని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత గ్రామమైన కొండారెడ్డిపల్లి గ్రామంలో పాల బిల్లులు సకాలంలో రాక పాడి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇదే పరిస్థితి రాష్ట్రమంతటా ఉందన్నారు. ప్రజలు అంతా గమనిస్తున్నారని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. బిజెపి జిల్లా నాయకులు భీమయ్య మండల కార్యదర్శులు సైదులు జగన్మోహన్ రెడ్డి నవీన్ రెడ్డి సంతోష్ యాదవ్ సైదులు వెంకటస్వామి మహేష్ తిరుపతయ్య పాల్గొన్నారు.

**CHANGE OF NAME**
I P.KRISHNAIAH S/O P.Narayana govt Teacher Residence Palakonda, Mahabubnagar have changed my name to PITLA KRISHNA vide affidavit Dt: 28/08/2025, sworn before notary Syed Faquruddin advocate

## న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఆదేశానుసారం పోలీస్ స్టేషన్ విజిటింగ్



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఆదేశానుసారం లీగల్ సర్వీసెస్ యూనిట్ ఫర్ చిల్డ్రన్ యొక్క క్యాలెండర్ కార్యక్రమంలో భాగంగా దామరగిద్ద పోలీస్ స్టేషన్ సందర్శనం చేయడంలో భాగంగా చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ కే లక్ష్మీపతి గౌడ్ మరియు కోర్టు లైసన్స్ ఆఫీసర్ కృష్ణయ్య గౌడ్ పోలీస్ స్టేషన్ ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా స్టేషన్ ఎస్ఐ పి.రాజుతో బాల్య వివాహాల నిరోధానికి తీసుకుంటున్న చర్యల గురించి మరియు బాలకార్మిక వ్యవస్థ గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ మేము తీసుకుంటున్న చర్యలతో ఆయా గ్రామాలలో బాల్యవివాహాలు తగ్గాయని ,మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా చేపడుతున్న న్యాయ అవగాహన సదస్సులతో జనాలలో చైతన్యం బాగా పెరిగిందని తెలియజేశారు.

## జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో ఘనంగా వినాయక చవితి వేడుకలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన మట్టి గణపతి విగ్రహం వద్ద జిల్లా ఎస్పీ యోగేష్ గౌతం దంపతులు, పోలీసు అధికారులు, సిబందితో కలిసి పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. ఈ పూజా కార్యక్రమంలో అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్య, ఆర్ ఐ. నరసిం హ,టౌన్ ఎస్సై లు వెంకటే శ్వర్లు,నరేష్, పురుషోత్తం,ఆర్ ఎస్సై శివశంకర్, శిరీష, మద్ద య్య, ఎ ఆర్ ఎస్సై లు, ఆర్మడు రిజర్వు పోలీస్ సిబ్బంది, తది తరులు పాల్గొన్నారు.

## నెరవేరిన గుడ్లనర్వ, కార్కొండ, వసంతపూర్, గ్రామాల కల



**బిజినాపల్లి మేజర్ న్యూస్:** మండలంలోని గుడ్లనర్వ, కార్కొండ, వసంతపూర్, కుమ్మెర గ్రామాల ప్రజలు గురువారం పాలెం బ్రిడ్జి వద్ద మాజీ సీఎం కేసీఆర్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు గతంలోపాలెం %-% గుడ్లనర్వ గ్రామాల రహదారి మార్గంలో ఉన్న పాలెం చెరువు అలుగు పారుతున్నపుడు ప్రతి ఏటా అలుగు దాటేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నా గ్రామల ప్రజలు,రైతులు,విద్యార్థులు గత ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే ఆయన స్పందించి అధికారులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తో మాట్లాడి నిధులు మంజూరు చేయించి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేశారు ఈ సందర్భంగా గురువారం ఆయా గ్రామ ప్రజలు పాలెం దగ్గర బ్రిడ్జి పై ఆనందోత్సాహాలతో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్,మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి ఆయనపై కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు,%దీ=జా% పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఓటరు ముసాయిదా జాబితా విడుదల



**వంగూరు మేజర్ న్యూస్.** మండల ప్రజా పరిషత్ కార్యాలయం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గురువారం ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా ఓటర్ ముసాయిదా జాబితాను గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో బ్రహ్మాచారి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ ముసాయిదా జాబితాలో అభ్యంతరాలు ఉన్నట్లయితే తాసిల్దార్ కార్యాలయంలో ఈనెల 29 30వ తేదీలలో వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలన్నారు. 31వ తేదీ ఫిర్యాదులు సలహాలు సూచనలను పరిశీలించడం జరుగుతుందన్నారు. సెప్టెంబర్ రెండవ తేదీన జిల్లా ఎన్నికల అధికారి తుది ఓటర్ జాబితాను విడుదల చేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రమేష్ నాయక్ మాజీ ఎంపీటీసీ రమేష్ గౌడ్ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు జువ్వ కృష్ణయ్య సీనియర్ నాయకులు యాదగిరిరావు యాదయ్య ఎల్లా గౌడ్ జనార్ధన్ గఫూర్ మల్లేష్ మురళి గౌడ్ రమేష్ సత్తయ్య రఫీ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్



**పెద్దకొత్తపల్లి. మేజర్‌న్యూస్:** మండలంలోని దేవుల్ తిరుమలాపూర్, జొన్నలబొగూడ, చిన్నకొత్తపల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజలు ఘనంగా నిర్వహించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు గురువారం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ఇండ్ల ప్రొసీడింగ్ లు లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చి పదేళ్లు ముఖ్యమంత్రిగా కేసీఆర్ పనిచేసినా ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు కేటాయించి, నిరుపేదలకు రూ.500000 సహాయం అందజేస్తూ పేదల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన కొనసాగుతుందని గుర్తు చేశారు.లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి, మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావుకి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ స్థానికంగా వెలసిన గణనాథులను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల మార్కెట్ చైర్మన్ దండు నరసింహ, సింగిల్ విండో చైర్మన్ బి. శ్రీనివాస్, మాజీ జడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్రయ్య, మాజీ ఎంపీపీ వరదరాజుల వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచులు వి. సత్యం, ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, పగడాల చిన్నయ్య, డాక్టర్ కురుమూర్తి, మాజీ ఎంపీటీసీలు డి. రవికుమార్, బద్దె నాయక్, ఆది ధర్మేందర్, కొండల్ గౌడ్, గ్రామ కార్యదర్శులు, కాంగ్రెస్ నాయకులు బీరం సుదర్శన్ రెడ్డి, వి. శ్రీనివాసులు, తిరుపతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు జడ్పిహెచ్ఎస్ ఆలేరు పాఠశాల విద్యార్థి ఎంపిక



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెల్కపల్లి మండలం పరిధిలోనిఆలేరు జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలకు చెందిన దండు రామ్ చరణ్ అనే విద్యార్థి నాగర్ కర్నూల్ జిల్లాలోని ఆగస్టు 10వ తేదీన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ సెలక్షన్ లో కల్వకుర్తి బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన అథ్లెటిక్స్ పోటీలలో తెల్కపల్లి మండలం ఆలేరు పాఠశాల విద్యార్థి అండర్ 16 సంవత్సరాల బాలుర విభాగంలో దండు రాంచరణ్, పదవ తరగతి అండర్ 16 సంవత్సరాల బాలుర విభాగంలో 600 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనాడు. ఈ నెలలో జరుగుచున్న 30 ,31 వ తేదీలలో మహబూబ్ నగర్ జిల్లాలోని పాలమూరు యూనివర్సిటీ సింథటిక్ గ్రౌండ్లో పాల్గొంటున్నట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. నరహరి మరియు ఫిజికల్ డైరెక్టర్ శ్రీ ఎ బాలయ్య గారు తెలిపారు.. ఈ సందర్భంగా ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నంత ప్రధాన ఉపాధ్యాయులు జి నరహరి మాట్లాడుతూ చిన్న స్థాయి నుంచి ఉన్నతమైన భావాలతో భావి భారత పౌరులుగా ఎదిగే విధంగా ఆలేరు పాఠశాల విద్యార్థి విజయం సాధించే విధంగా ఉపాధ్యాయుల అందరి సహాయ సహకారాలు ఎంతగానో కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు అదేవిధంగా ప్రతి విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు బాగు కోసం ఎంతైనా శ్రమించి ప్రభుత్వ పాఠశాలకే పంపించే విధంగా తల్లిదండ్రులు గ్రామ ప్రజాప్రతినిధులు యువజన సంఘాలు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు భవిష్యత్తులో ఈ విద్యార్థులు ఉన్నతమైన శిఖరాలను ఆరోపించాలని ఆయన అభినందించారు వీరి ఎంపిక పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం ,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ మరియు గ్రామ పెద్దలు విద్యార్థులు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్‌లో చేరిన టిఆర్ఎస్ సింగల్ విండో చైర్మన్ డి భాస్కర్ రెడ్డి టిఆర్ఎస్ నాయకులు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ డి. భాస్కర్ రెడ్డి గురువారం నాగర్ కర్నూల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కుచ్ కులరాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు, చైర్మన్ గతంలో బీఆర్ఎస్ పార్టీలో ఉంటూ చురుకైన పాత్ర పోషించారు, రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరు, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి సేవా దృక్పథం నచ్చి కాంగ్రెస్ లో చేరుతున్నట్టు తెలిపారు, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ రెడ్డికి కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు, తాళ్లపల్లి గ్రామానికి చెందిన చైర్మన్ భాస్కర్ రెడ్డి తో మాజీ ఎంపీపీ రాములు మాజీ బసవయ్య ఉప సర్పంచ్ సి గోపాల్ శ్రీ మల్లేష్ ఎం రాజేందర్ రెడ్డి ఎం రమేష్ నడిగడ్డ గ్రామం నుండి టిఆర్ఎస్ మాజీ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి కే సుధాకర్ రెడ్డి చోట మియా కే వెంకటయ్య కేవీదన్న ఎండి నిరంజన్ అదే గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ మామిళ్ళపల్లి రాములు, లక్నారంకు చెందిన శ్రీనివాస్ గౌడ్, గౌరెడ్డిపల్లి చెందిన సింగిల్ విండో డైరెక్టర్ అచ్యుతారెడ్డి , నడిగడ్డ గ్రామానికి చెందిన గోవర్ధన్ రెడ్డి ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు, వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువాలు వేసి పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా తెలకపల్లి సింగిల్ విండో ఉపాధ్యక్షుడు మామిళ్ళపల్లి యాదయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, కే. వెంకటయ్య గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ రాజ మహేందర్ రెడ్డి సుజీవన్ రెడ్డి బొపెల్లి మాజీ ఎంపిటిసి నిరంజన్ కర్నాటి యాదవ్ రెడ్డి కదుకుంట్ల శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో ప్రైవేటీకరణ వ్యతిరేకంగా పోరాడాలి: నేతలు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** విద్యుత్ పోరాటంలో హైదరాబాద్ బషీర్బాగ్లో కాల్పుల్లో మరణించిన అమరవీరుల స్ఫూర్తితో విద్యుత్ ప్రవేగీకరణ వ్యతిరేకంగా పోరాడాలని సిపిఐ నేతలు పిలుపునిచ్చారు. వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేశ్, కార్యవర్గ సభ్యులు కళావతమ్మ శ్రీరామ్ గోపాలకృష్ణ మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో సీఎం చంద్రబాబువిద్యుత్ చార్జీల పెంపు, ప్రైవేటీకరణకు నిర్ణయించారన్నారు. దానికి వ్యతిరేకంగా వామపక్షాలు ఆరు నెలలపాటు వెదురుపాల్లో వివిధ రూపాల్లో పోరాట కార్యక్రమాలను చేపట్టాయి అన్నారు. ఆగస్టు 28, 2000 సంవత్సరంలో ప్రభుత్వ తీర్పు నిరసనగా అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చి హైదరాబాద్ చేరుకున్నయన్నారు. ప్రదర్శన బషీర్బాకు చేరుకోగానే పోలీసులు జలపి రంగులు, రాళ్లు తుపాకుల కాల్పులతో దాడి చేశారన్నారు. విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి, రామకృష్ణ కాల్పుల్లో చనిపోగా ముఖ్యమైన నాయకులు వందలాదిమంది గాయపడ్డారన్నారు. పోరాటం ఫలితంగా విద్యుత్ చార్జీల పెంపు ప్రైవేటీకరణ ఆగిపోయిందన్నారు. అంతేగాక తర్వాత వచ్చిన అసెంబ్లీ ఎన్నికల్లో చంద్రబాబును ప్రజలు చిత్తుగా ఓడించారన్నారు.ఉద్యమాల భయంతో పాలక ప్రభుత్వాలు 10 ఏళ్ల పాటు చార్జీలు పెంచే ధైర్యం చేయలేదన్నారు. కేంద్రం విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించేందుకు వేగంగా అడుగులు వేస్తుందన్నారు. నిలువరించేందుకు నాటి పోరాట యోధుల స్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధం కావాలని కోరారు. ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు కళావతమ్మ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరామ్, సిపిఐ పట్టణ సహకార దర్శి గోపాలకృష్ణ, భవనిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న కుర్మయ్య, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు పట్టణ అధ్యక్షులు జయమ్మ, కో కన్వీనర్ శిరీష, లక్ష్మీనారాయణ, రమణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ నిధులతో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులను వెంటనే పూర్తి చేయాలి

### - జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్

**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ మండలంలోని దేశి ఇటిక్యాల గ్రామ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్, మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పలు అంశాలను డిఇఓ స్వయంగా పరిశీలించారు. ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులతో అక్షరాలు, పదాలు చదివించారు. ఆపై 7వ తరగతి తరగతులను సందర్శించి, పదవ తరగతి విద్యార్థులకు పాఠాలు బోధించి, పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి, వారి విషయావగహన పరీక్షించారు. స్పష్టమైన ప్రణాళికతో చదివి విజయం సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థికి నోట్‌బుక్స్, యూనిఫాంలు అందాయా అని అడిగి తెలుసుకున్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి గారి నిధులతో కోటి రూపాయలతో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులను డిఇఓ రమేష్ కుమార్ పరిశీలించారు. తరగతిగది నిర్మాణాలను నాణ్యత ప్రమాణాలు పాటించి వేగవంతంగా పూర్తి చేయాలని డిఈవో ఇంజనీరింగ్ అధికారులను సూచించారు.

## రోడ్లకు ఇరువైపులా ముళ్లకంపలు తొలగింపు



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారి, తాళ్లవాగు దగ్గర ముళ్ళ కంపలు చెత్తా చెదారం చేరి అపరిశుభ్రంగా,ప్రజలకు అసౌకర్యంగా ఉన్న విషయాన్ని గ్రహించిన ఎంపీడీవో జయరాం నాయక్ స్పందించి పరిసర ప్రాంతాలను గురువారం దగ్గరుండి శుభ్రం చేయించారు. ఎంపీడీవో పనితీరు పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## 108 అంబులెన్స్ సేవలను గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



**రాజోలి మేజర్ న్యూస్:** గురువారం రాజోలి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 108 సేవల గురించి మరియు పరికరాలు వాటి పనితీరు అంబులెన్స్ ఎలా పనిచేస్తుందనె విషయం పై 108 ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ ప్రోగ్రాం మేనేజర్ రవి వివరించడం జరిగింది గర్భిణీ స్త్రీలను పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి సరైన సమయంలో తరలించడానికి చాలావరకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు రాజోలి మండలం పరిసర ప్రాంతాల ప్రజలకు ఎలాంటి అత్యవసరం వైద్య సహాయం కావాలన్నా 108 నెంబరును సంప్రదించాలని. 108 సిబ్బంది సకాలంలో స్పందించి దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తారని పేర్కొన్నారు అత్యవసర కేసులు అదేవిధంగా గర్భిణీ స్త్రీలు ఎట్టి పరిస్థితుల్లో 108 సదుపాయం ఉపయోగించుకోవాలని అప్పుడే పుట్టిన బిడ్డలకు ఎలాంటి వైద్య సహయం కావాలన్న 108 సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గద్వాల జిల్లా 108 జిల్లా కోఆర్డినేటర్ రత్నమయ్య, రాజోలి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు భగీరథ రెడ్డి సిబ్బంది నవీన్ ఆనంద్ కృష్ణ వర్మ పాల్గొన్నారు

## గద్వాల్ జిల్లాలో నూతన నాయి బ్రాహ్మణ సేవా సంఘం కమిటీ ఎన్నిక



**ఐజ మేజర్‌న్యూస్:** జోగులంబ గద్వాల్ జిల్లా పట్టణ పరిధిలోని రామ్ నగర్ లో గురువారం రోజు జరిగిన నాయి బ్రాహ్మణ సేవా సంఘ ప్రమాణస్వీకార కార్యక్రమంలో నూతనంగా ఎన్నుకోబడిన కోశాధికారి సోమశేఖర్ ( ఐజ ) , అధ్యక్షులు సుధాకర్ లను నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వారికి ఐజ పట్టణం మండలం తరపున శుభాకాంక్షలు తెలియజేసిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐజ, కమిటీ సభ్యులు నూతనంగా ఎన్నికైన వారికి పూలమానాలతో సత్కరిస్తూ శాలువా కప్పి సన్మానించి సేవా సంఘానికి సమాజానికి మంచి చేయాలని ఆకాంక్షించారు. ఐజ మండల అధ్యక్షులు శేఖర్, రంగన్న, సూర్యుడు, వెంకటేష్ ఇతర సభ్యులు ఉన్నారు.

## బీఆర్ఎస్ గూటికి చేరనున్న మాజీ మున్సిపల్ చైర్మన్

- కాంగ్రెస్ పార్టీకి బిఎస్. కేశవ్ రాజీనామా
- కాంగ్రెస్‌ను వీడి బిఆర్ఎస్ పార్టీ చేరికకు రంగం సిద్ధం
- విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన మాజీ మున్సిపల్ చైర్మన్ బిఎస్. కేశవ్



**గద్వాల టౌన్ మేజర్‌న్యూస్:** నడిగడ్డలో గద్వాల రాజకీయం రోజురోజుకు కొత్త మలుపులు తిరుగుతున్నాయి. తాజాగా గద్వాల మాజీ మున్సిపల్ చైర్మన్ బిఎస్. కేశవ్ తో పాటు మరికొందరు గద్వాల పట్టణానికి సంబంధించిన పలువురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీని వీడి గులాబీ గూటికి చేరుతున్నట్లు గురువారం గద్వాల జిల్లా కేంద్రంలోని అక్షయ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బిఎస్. కేశవ్ వివరాలను వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కేశవ్ మరికొంతమంది పార్టీ మారిన విషయం తెలిసిందే.. అయితే తమకు అండగా ఉంటారనుకున్న నాయకులు సైతం న్యాయం చేస్తారన్న నమ్మకంతో ఇటీవల గద్వాలలో తన అనుచరులతో పెద్ద ఎత్తున భారీ సమావేశం నిర్వహించి పార్టీలో వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధిష్టానానికి సంకేతాలు ఇచ్చే ప్రయత్నాలు చేశారు. కానీ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని స్థానిక సంస్థల ఎన్నికలలో తప్పకుండా ప్రాధాన్యతను ఇస్తామని ముఖ్యనాయకులు ఎవరూ కూడా హామీ ఇవ్వకపోవడంతో కాంగ్రెస్ పార్టీ నిజమైన కార్యకర్తలకు అన్యాయం చేసిందని, కార్యకర్తల మనోభావాలకు గౌరవం ఇవ్వక కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేసిందని అందుకే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు ఆయన తెలిపారు. గద్వాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన నియోజక వర్గ ఇన్చార్జి బీసీ నేత అయిన సరిత తిరుపతయ్యకు ఎందుకు కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వల్ల ఎలాంటి అభివృద్ధి జరగడం లేదని, తెలంగాణకు నిజమైన అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీ ద్వారానే జరిగిందని ఆయన తెలిపారు. గద్వాల ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత బీఆర్ఎస్ పార్టీలో ఉన్నట్లు ఆయన చెబుతున్నారని దానికి గద్వాలలో జరిగే కేటీఆర్ సభ ద్వారా ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డికి సరైన సమాధానం చెబుతామని స్పష్టం చేశారు. పార్టీ మార్పు కేవలం తాను నమ్ముకున్న యువత కోసమే బీఆర్ఎస్ లో చేరుతున్నట్లు ఆయన వెల్లడించారు. బిఆర్ఎస్ పార్టీ అధిష్ఠానం మేరకు గులాబీ జెండా కిందనే పని చేస్తానని ఎలాంటి పదవులు ఆశించడం లేదని ఆయన తెలిపారు. వచ్చే నెల 6లేదా 10న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, మాజీ ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచులతో పాటు మరికొందరు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు మాజీ మున్సిపల్ చైర్మన్ బిఎస్. కేశవ్ మీడియాకు తెలిపారు.

**బిఆర్ఎస్ పార్టీకి మరింత బలం...** గతంలో బీఆర్ఎస్ పార్టీలో ఉండి కాంగ్రెస్ పార్టీలో చేరిన మున్సిపల్ మాజీ చైర్మన్ బిఎస్ కేశవ్, మరి కొందరు తిరిగి బీఆర్ఎస్ పార్టీలోకి చేరేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో గద్వాల రాజకీయాలు మరింత వేడెక్కనున్నాయి. ఇప్పటికే ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలిసి పార్టీ చేరికపై సుముఖత చూపి వచ్చేనెల 6 లేదా 10న గద్వాలలో బహిరంగ సభ నిర్వహించి పెద్ద ఎత్తున కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరుతుండటంతో ఇప్పటికే బిఆర్ఎస్ పూర్తి బాధ్యతలు బాసు హనుమంతు నాయుడు కొనసాగిస్తుండగా తాజాగా గద్వాల మాజీ మున్సిపల్ చైర్మన్ పార్టీలోకి రానున్నడంతో కారు పార్టీ మరింత బలం పుంజుకోనుందని పార్టీ శ్రేణులు అంటున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో డెంగి పరీక్షల సంఖ్య పెంచాలి

### - కలెక్టర్ ఆదర్శ సురభి



**గోపాలపేట మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసి టిసి తీసుకొని వారిని గుర్తించి ఉన్నత విద్య కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించారు గురువారం మండ ల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మికంగా పనిచేశారు అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులను గుర్తించి వారు ఉన్నత విద్యను కోసాగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు పదో తరగతి ఫలితాల్లో రిపోర్ట్‌ను పరిశీలించి ఈ ఏడాది వెనకబడిన విద్యార్థులకు మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఏవిధంగా చర్యలు తీసుకుంటారని ఉపాధ్యాయుల ను ప్రశ్నించారు ప్రభుత్వ పాఠశాలల్లో జరిగే పదో తరగతి విద్యార్థులు శాతం పాస్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గత ఏడాది కంటే ఈ విద్యా సంవత్సరం కొత్త ఫలితాలు సాధించాలని ప్రధానంగా గణితం పై దృష్టి సాధించి విద్యార్థులకు మెలకువలు నేర్పించాలని అన్నారు పీఎం శ్రీ పథకం కింద పాఠశాలలో నిర్మించ తలపెట్టిన ల్యాబ్ భవన నిర్మాణం పనులను పరిశీలించారు పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు అదేవిధంగా పిఎం శ్రీ పథకం కింద పాఠశాలకు మంజూరైన మ్యూజిక్ బ్యాండ్ పరికరాలను కలెక్టర్ పరిశీలించి వాటిని వినియోగంలోకి తీసుకొచ్చేందుకు కావాల్సిన శిక్షణ సంబంధిత సిబ్బంది నేర్చుకుని విద్యార్థులకు నేర్పించాలని చెప్పారు అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో తనిఖీ చేశారు ఆస్పత్రిలో డెంగ్యూ పరీక్షల సంఖ్య పెంచాలని తెలిపారు ఓ పి డి ఈ డి డి రిజిస్టార్లను పరిశీలించారు నిత్యం ఆసుపత్రికి జ్వరంతో బాధపడుతూ ఎంతమంది వస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు జ్వరంతో బాధపడుతూ ఆసుపత్రికి వచ్చే వారందరికీ డెంగ్యూ టెస్ట్ లు తప్పకుండా చేయాలని ఆదేశించారు రాట్ పరీక్షల సంఖ్య పెంచాలని సిబ్బందికి సూచించారు డెంగ్యూ పాజిటివ్ కేసు నమోదు అయిన వారి చికిత్స గురించి వారి ప్రాంతాల్లో తీసుకుంటున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు ప్రాథమిక వ్యవసాయ సహకరికాన్ని కలెక్టర్ సందర్శించారు యూరియా విక్రయాలను వ్యవసాయ అధికారులు జాగ్రత్తగా పర్యవేక్షించాలని సూచించారు క్యూ లైన్ లో నిలబడిన రైతుల్లో ఇంతవరకు 30 పైగా సంచులు తీసుకొని వెళ్ళినవారు ఎవరైనా ఉంటే తనిఖీ చేసి వారిని పంపిచేయాలని సూచించారు అదేవిధంగా ప్రైవేటు డీలర్ల వద్ద ఉన్న స్టాకు సంబంధించిన వివరాలను బోర్డులో పెట్టాలని ఆదేశించారు యూరియా కోసం వచ్చి అక్కడ నిలిచిన రైతులతో కలెక్టర్ మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు ప్రోగ్రామ్ ఆఫీసర్ సాయినాథ్ రెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్ తాసిల్దార్ పాండు నాయక్ మండల విద్యాధికారి ప్రభాకర్ తదితరులు ఉన్నారు

## పాత జాబితా ప్రకారం ఎన్నికల నిర్వహించాలని వినతిపత్రం ఇచ్చిన గ్రామస్తులు



**రాజోలి మేజర్‌న్యూస్:** రాజోలి మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను పాత జాబితా ప్రకారమే నిర్వహించాలని గ్రామ మరియు మండల అధికారులను కోరడం జరిగింది కొత్త జాబితా ప్రకారం నిర్వహిస్తే అందులో వార్డువారిగా ఓట్లు వేసే ప్రజలకు చాలా ఇబ్బందులు ఏర్పడతాయని దానితోపాటు ఒక్కొక్క వార్డులో సరైన జాబితా లేనందువలన ప్రజలు ఎవరి ఓటు ఎవరి వార్డులో ఉందని కూడా వెతుక్కోవడానికి చాలా ఇబ్బందులు ఉన్నాయి దానితోపాటు స్థానికంగా ఉండే ఓటర్ కూడా వేరే వార్డులో వెళ్లడం అది పెద్ద సమస్యగా మారడం జరిగినది అందుకోసం ఈరోజురాజోలి గ్రామపంచాయతీలో నిర్వహించిన ఓటర్ జాబితా సెర్చింగ్ ప్రోగ్రాం లో తాజా మాజీ ప్రజా ప్రతినిధులతో సెర్చింగ్ చేయడంతో ఇలాంటి తప్పులు బయటికి రావడంతో అందులో కొంతమంది గ్రామస్తులు మాకు మునుపటి పాత జాబితా ప్రకారమే అనగా అసెంబ్లీ ఎన్నికల్లో నిర్వహించిన జాబితానే ఉపయోగించవలసిందిగా గ్రామ మరియు మండల అధికారులకు విన్నవించడం జరిగింది కార్యక్రమం అనంతరం గ్రామ ప్రజలు మాట్లాడుతూ మాకు పాత జాబితా ప్రకారమే ఎన్నికలు నిర్వహించాలని మేము గతంలో రెండుసార్లు గ్రామ మరియు మండల జిల్లా అధికారులను కలవడం జరిగింది ఈ సమస్య మీద ఈరోజు కూడా కొత్త జాబితా ని పరిశీలించి ఇది సరైనదిగా లేదని నిర్ధారించుకొని ఎన్నికల సమయంలో ప్రజలకి ఇబ్బందులు ఏర్పడతాయని క్లుప్తంగా గ్రామా మరియు మండల అధికారులకు విన్నవించడం జరిగింది రాజోలి మండల కేంద్రమైన రాజోలి గ్రామము 2009 నాడు వరద వచ్చినప్పుడు ఈ గ్రామం రెండు గ్రాములుగా విడిపోతూ ఐక్యతగా ఉండడం జరిగింది కావున పాత జాబితాపా కారమేస్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని జిల్లాస్థాయి అధికారులకు దృష్టికి తీసుకు వెళ్లగలరని గ్రామస్తులు కలిసి వినతి పత్రాన్ని అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు గ్రామ మరియు మండల అధికారులు పాల్గొనడం జరిగింది

## ఘనంగా విఘ్నేశ్వర పూజలు నిర్వహించిన గౌతమ్ మోడల్ హై స్కూల్



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం పెద్ద చింతకుంట గ్రామ శివారులో ఉన్న గౌతమ్ మోడల్ హై స్కూల్ కరస్పాండెంట్ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవ పూజలు నిర్వహించారు. విఘ్నేశ్వర నవరా త్రి ఉత్సవాలు గొప్ప అనుభూతిని ఇస్తావని శక్తి పరవశాన్ని పెంపొందిస్తుందని వినాయకుడికి పూజ చేయడం వలన సకల సుఖాలతో పాటు అడ్డంకులు తొలగిపోతామని విజయాలను అందజేస్తుందని తెలిపారు. మా పాఠశాలలో పూజ నిర్వహించిన సందర్భంగా వచ్చిన అతిథులు శ్రీ భారతి స్కూల్ కరస్పాండెంట్ లక్ష్మీకాంత్ రెడ్డి తపోవాన్ స్కూల్ కరస్పాండెంట్ నిరంజన్ రెడ్డి శ్రీవాణి స్కూల్ కరస్పాండెంట్ వెంకటేశ్వర శర్మ వారి స్కూల్లో ఉన్నటువంటి విద్యార్థులకు వినాయకుడి ఆశీస్సులు ఉండి పాఠశాలలో ఎన్నో విజయాలను ఆశించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ మోడల్ హై స్కూల్ ప్రిన్సిపల్ రాధిక ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లైన్ వాడ మంటపంలో వినాయకుడిని ప్రతిష్టించిన నామాజీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట పట్టణంలో లైన్ వాడ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంటపం లో బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ వినాయకుడిని ప్రతిష్టించి చవితి పూజలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు వినాయక చవితి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్ వాడ యువజన సంఘం సభ్యులు క్యాటన్ రఘునాథ్, నందు నామాజీ, తిమ్మప్ప, తాటికృష్ణ, లక్ష్మణ రావు, కృష్ణ, హన్మంతు రావు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో గణనాథుల ప్రతిష్టాపన



**ఊట్కూర్ మేజర్‌న్యూస్:** వినాయక చవితి సందర్భంగా మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో వాడవాడలో గణనాథులను దేవాలయాలు, ప్రత్యేక మండపాలలో ప్రతిష్టించారు. గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రసాదాలు పంపిణీ చేశారు. శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి మాత సన్నిధిలో స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణపయ్యకు మీదిగేరి హిమ రమేష్ దంపతులు తొలిపూజ చేశారు. పూజారి వేణుగోపాల్ చారి, దొరోల్ల కృష్ణయ్య, హెచ్. నర్సింహ, రాఘవేంద్ర, కుర్మప్ప, వెంకప్ప గౌడ్, శివ కుమార్, రాజు, మహేష్ గౌడ్, రాజా గౌడ్, రాము, భీమేశ్వర్ పాల్గొన్నారు.

## ఆనాటి విద్యుత్తు ఉద్యమ పోరాట ఫలితమే రైతులకు ఉచిత విద్యుత్తు



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలో విద్యుత్తు పోరాటంలో అసువులుబాసిన సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో అమరవీరులకు ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకులు గోపాల్, సీపీఎం మండల కార్యదర్శి అంజిలయ్య గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రపంచ బ్యాంకు ఆదేశాలతో విద్యుత్తు ప్రైవేటీకరణచేసి వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టి అధిక కరెంటు బిల్లులు వసూలు చేస్తుంటే, విద్యుత్తు ప్రైవేటీకరణ ఆపాలని కోరుతూ నిరసన చేపట్టిన సీపీఎం వామపక్ష పార్టీల ర్యాలీ మీద విచక్షణ రహితంగా కాల్పులు జరిపితే ముగ్గురు వీరులు అమరులయ్యారని అనేకమందికి గాయాలయ్యాయని అన్నారు. ఆ పోరాట ఫలితమే నేడు రైతులకు ఉచిత విద్యుత్తు పథకం అని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు మహేష్ కుమార్ గౌడ్, జోషి,శివకుమార్, మోహన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రీ ప్రైమరీకి దరఖాస్తుల ఆహ్వానం

**కోడేరు, మేజర్ న్యూస్:** మండలంలోని కోడేరు (బాయ్స్) ప్రాథమిక పాఠశాల మరియు బాడిగదిన్నె ప్రాథమిక పాఠశాల మరియు కొండ్రావు పల్లి మూడు పాఠశాలలకు ప్రీ ప్రైమరీ పాఠశాలలు మంజూరైనట్లు మండల విద్యాధికారి భాస్కర్ శర్మ తెలిపారు. ఈ పాఠశాలల్లో పనిచేయడానికి ఇంటర్మీడియట్ మరియు ఆ పై చదువు తో అర్హత ఉన్న అభ్యర్థులు అప్లికేషన్లు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో అప్లై చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి భాస్కర్ శర్మ తెలియజేశారు.

# ఒకరి నేత్రదానం - ఇద్దరి జీవితాలకు వెలుగునిస్తుంది

### -జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవికుమార్



**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** ఒకరి నేత్ర దానం ఇద్దరి జీవితాలకు వెలుగునిస్తుందని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె రవికుమార్ తెలిపారు. నాగర్కర్నూల్ జిల్లా పాత కలెక్టరేట్ కార్యాలయంలో నేత్రదాన పక్షోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈరోజు ఏర్పాటు చేసిన కంటి పరీక్షా శిబిరంలో 68 మందిని పరీక్షించి, అర్హులైన 21 మందిని కంటి శుక్లాల శస్త్ర చికిత్స కొరకు ప్రత్యేక అంబులెన్స్ వాహనం ద్వారా మహబూబ్ నగర్ లయన్స్ రామ్ రెడ్డి హాస్పిటల్ కు తరలించారు. ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ నేత్ర దాన ప్రతిజ్ఞ చేయించారు మరియు నీతి ప్రధాన ఆవశ్యకత గురించి అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్వో డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ భారతదేశంలో ఒక కోటి మందికిపైగా అంధులు ఉన్నారని వారిలో అత్యధికంగా కంటి శుక్లం వలన చూపు కోల్పోయిన వారే. అదృష్టవశాత్తు శుక్లము వలన పోయిన దృష్టిని కృతిమ కటకాలతో చిన్న శస్త్ర చికిత్స ద్వారా తిరిగి పొందవచ్చు. 20 లక్షలకు పైగా భారతీయులు కార్నియల్ అంధత్వానికి గురయ్యారు వారిలో 60 శాతం పైగా 12 ఏళ్లలోపు వయసుగల వారే. కార్నియా అంధత్వము వలన పాడైన కార్నియాను చనిపోయిన వ్యక్తి నుండి పొందిన ఆరోగ్యవంతమైన కార్నియాతో మార్చడం ద్వారా మాత్రమే ఆ వ్యక్తి యొక్క దృష్టిని తిరిగి తీసుకురాగలము కార్నియాలు వాణిజ్యపరంగా లభించవు ఒక చనిపోయిన వ్యక్తి చేసిన నేత్రదానం ద్వారా మాత్రమే కార్నియా అంధత్వం ఉన్న వ్యక్తికి చూపును తిరిగి తీసుకురాగలమని అన్నారు కార్నియాలను వ్యక్తి మరణించిన తర్వాత 6-8 %ఎశీబతీం% లోపు తొలగించాలి. మొత్తం విధానము పరిశుభ్రమైన స్థితిలో సుమారు 20 నిమిషాల పాటు కొనసాగుతుందని చనిపోయిన తర్వాత ఏ వయసు వారైనా కార్నియాను డొనేట్ చేయవచ్చునని . హెచ్ఐవి, హెపటైటిస్ తదితర వ్యాధులతో బాధపడుతున్నవారు నేత్రదానానికి అనర్హులు అని అన్నారు ఎవరైనా నేత్రదానం చేయాలంటే మీదగ్గరలోని నేత్రాది కారిని (౦ 91738694048 0) సంప్రదించండి లేక 8522017659(రామాయమ్మ ఇంటర్నేషనల్ ఐ బ్యాంక్) కు %ఝశ్రీశ్రీ% చేయండి అని అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓడాక్టర్ వెంకట దాస్, నేత్రాధికారులు వెంకటస్వామి,కొత్ర బాలాజీ, హెల్త్ ఎడ్యుకేటర్ నరసింహ, డివిఎల్ఎం కుమార్, జూనియర్ అసిస్టెంట్ చెన్నకేశవ తదితరులు పాల్గొన్నారు.

# పదోతరగతి ఫలితాల్లో నర్వ పాఠశాల అగ్రస్థానంలో ఉండాలి

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నర్వ మేజర్ న్యూస్:** మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదోతరగతి గదిలోకి వెళ్ళి విద్యార్థులతో మాట్లాడారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉంటుందని అడిగి తెలుసుకున్నారు. ఒకరిద్దరు విద్యార్థులు అన్నం సరిగ్గా ఉండటం లేదని కలెక్టర్ కు తెలపగా వెంటనే బియ్యం మార్చి వేరే బియ్యంతో అన్నం చేయించాలని ఆదేశించారు. భోజనానికి ముందు అందరూ చేతులు శుభ్రం చేసుకోవాలని సూచించారు. వర్షాకాల సీజన్ కావడంతో అంటువ్యాధులు, జ్వరాలు వచ్చే అవకాశం ఉందని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఎఫ్ఏ - 1 పరీక్ష ఎలా రాశారని, ఏ సబ్జెక్ట్ హార్డ్ గా ఉందని విద్యార్థు లను అడిగారు. ఎక్కువ శాతం విద్యార్థులు హిందీ సబ్జెక్ట్ హార్డ్‌గా ఉందని తెలపడంతో స్పందించిన కలెక్టర్ ఇప్పటి నుంచి హిందీ క్లాస్ లో మెరుగైన బోధన జరిగేలా చర్యలు తీసుకోవాలని ఇన్ చార్జి హెచ్ ఎం ను ఆదేశించారు. గతేడాది పదో తరగతి ఫలితాల గురించి ఆరా తీశారు. ఈసారి పదో తరగతి పరీక్షల కోసం అందరూ కష్టపడి చదవాలని, పండగలు ఉన్నాయని ఎక్కువ రోజులు పాఠశాలకు సెలవు పెట్టవద్దని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. వినాయక చవితి సందర్భంగా 10 మంది విద్యార్థులు పాఠశాలకు అనుపస్థితి అయ్యారని తెలుసుకున్న కలెక్టర్ ఆయా విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి వారు పాఠశాలకు వచ్చేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. వచ్చే నెల నుంచి పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తారని, ఆ తరగతులకు అందరూ తప్పక హాజరు కావాలన్నారు. గతేడాది సాధించిన వందశాతం ఫలితాలను ఈ సారి కూడా సాధించాలన్నారు. తర్వాత పాఠశాల పక్కన మధ్యాహ్న భోజన వంట గదిని, సిద్ధం చేస్తున్న వంటను చూశారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం వుండాలని ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు. కట్టెలతో వంట చేయడం చూసిన కలెక్టర్ గ్యాస్ సిలిండర్ ను ఎందుకు వినియోగించడం లేదని ప్రశ్నించారు. ఇదివరకు తాను పాఠశాలను విజిట్ చేసిన సమయంలో ఆర్వో ప్లాంట్ వద్ద అపరిశుభ్రత నెలకొందని ఇప్పుడు శు భ్రంగా ఉందని, పాఠశాలలో ఏర్పాటు చేసిన సరస్వతి మాత విగ్రహం చాలా బాగుందని కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలకు పూర్వ విద్యార్థులు, దాతలు ఆర్వో ప్లాంట్, సీసీ కెమెరాలు, మైకులు అందజేశారని, పాఠశాల నిధులతో మిగతా అభివృద్ధి పనులు చేయడం జరిగిందని ఇన్‌చార్జీ హెచ్ఎం కలెక్టర్‌కు వివరించారు. చివరగా పాఠశాల విద్యార్థుల సంఖ్య, హాజరు, ఎఫ్1 ఫలితాలు, ఎల్ఐపి, సీ గ్రేడ్ విద్యార్థుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సారి పదోతరగతి ఫలితాల్లో నర్వ జెడ్పీ పాఠశాల అగ్రస్థానంలో ఉండాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నర్వ తహసిల్దార్ మల్లారెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి, ఆత్మకూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నర్వ మండల ఉపాధ్యక్షులు శరణప్ప, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సద్దలి అంజనేయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి సీపీఐ నాయకుల ఘన నివాళి



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** సిపిఐ మార్గదర్శి సమాజ నిర్మాణం కోసం పాటుపడి ప్రజల నుండి భౌతికంగా దూరమైనా పీడత తాడిత ప్రజల శాస్త్రీయబద్ధమైన ఆలోచనల తోటి గొప్ప పోరాట ఉద్యమ బాటలో నడిచిన మహా మేధావి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి అని ఆయన సేవలను కొనియాడుతూ ఆయన చిత్రపటానికి సిపిఐ ఆధ్వర్యంలో మల్దకల్ మండల కేంద్రంలో సీపీఐ మండల కార్యదర్శి జి.రంగన్న పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సురవరం సుధాకర్ రెడ్డి ప్రతి ఆలోచనను ప్రతి కార్యచరణ ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తు సమాజ నిర్మాణం కోసం పాటుపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ గుంటన్న గారి రంగన్న. ఎల్కూర్ గ్రామ కార్యదర్శి లక్ష్మన్న. వెంకటేష్. మల్దకల్ అంబేద్కర్ హమాలి యూనియన్ సంఘం తరఫున రాజు.రత్నం. నెక్ భీమన్న తిమ్మప్ప జమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

## 108 వాహనంలో ప్రసవం... తల్లి బిడ్డ క్షేమం



**అలంపూర్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జూలకల్లు గ్రామానికి చెందిన గర్భిణీ మైత్రికి గురువారం తెల్లవారుజామున పురిటి నొప్పులు వచ్చాయి. దీంతో కుటుంబ సభ్యులు 108 కి ఫోన్ చేశారు. మానవపాడు 108 వాహనం గ్రామానికి చేరుకొని ఆమెని డెలివరీ నిమిత్తం వడ్డేపల్లికి ఆస్పత్రికి తీసుకువస్తుండగా పురిటి నొప్పులు ఎక్కువయ్యాయి. మార్గమధ్యలో 108 టెక్నీషియన్ కల్పన డెలివరీ చేసింది. పండంటి మగ బిడ్డకు పురుడు పోయడం జరిగింది. కుటుంబ సభ్యులు సంతోష వ్యక్తం చేసి 108 సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేసారు. అనంతరం తల్లి బిడ్డను వడ్డేపల్లి ఆసుపత్రికి తరలించారు. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారు.

## గ్రామ పంచాయతీలో ఓటర్ల జాబితా ప్రదర్శన



**ఊట్కూర్ మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఆదేశాల మేరకు ఊ ట ్కూ ర ్ ు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఓటర్ల జాబితాను గ ు ర ు వా ర ం ప్రదర్శించారు. గ్రామ ప్రజలు, నాయకులు, పెద్దలు ఈ జాబితాను పరిశీలించవచ్చని గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు తెలిపారు. జాబితాలో ఏవైనా తప్పులు లేదా అభ్యంతరాలు ఉంటే వెంటనే గ్రామపంచాయతీకి తెలియజేయాలని ఆయన కోరారు.

సూర్య
www.suryaa.com



## ఏఎస్ఐ శ్రీనివాసులు హఠాత్మరణం బాధాకరం



**లింగాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లింగాల పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసులు గుండెపోటుతోహఠాత్మరణం బాధాకరమని మాజీ సింగల్ విండో అధ్యక్షులు,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రంగినేని శ్రీనివాసరావు అన్నారు. గురు వారం బల్మూరు మండలం కొండనాగుల గ్రామంలో తన నివాసంలో ఏఎస్ఐ శ్రీనివాసులు ఉదయం ఊపిరి సంబంధిత సమస్యతో బాధపడుతుండడంతో కుటుంబ సభ్యులు అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్న సమయంలో అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో మరణించారు.విషయాన్ని తెలుసుకొని ఆయన నివాసానికి వెళ్లి విచ్చేసి పార్థివదేహానికి పుష్పగుచ్ఛముంచి నివాళులర్పించారు. అంకితభావంతో విధులను నిర్వహించి ప్రజల అభిమానాన్ని పొందిన ఏఎస్ఐ శ్రీనివాసులు మృతి తీరని లోటు అని పలువురు పేర్కొన్నారు.సంతాపం తెలిపిన వారిలో గిరిజన ఉద్యోగస్తుల సంఘం నియోజకవర్గ అధ్యక్షులు శంకర్ రాథోడ్, లింగాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూజారి వెంకటయ్య, ఏకలవ్య గ్లోబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉల్లంగోండ్ల రాజు, రాయవరం మాజీ సర్పంచ్ మల్లయ్య, దారారం శ్రీశైలం, సురాపూర్ తిరుపతయ్య, మేకల నందిని, కురువ శ్రీశైలం,కావేటి వెంకటయ్య, హరితేజ గౌడ్, వెంకటేష్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పనిముట్లపై సబ్సిడీ రైతులకు శుభవార్త

### - మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్ నాయక్

**ఉప్పునుంతల మేజర్న్యూస్:** 2025%-%26 సంవత్సరానికి సంబంధించి వ్యవసాయ యంత్రీకరణ ఉపమిషన్ కార్యక్రమం కింద రైతులకు సబ్సిడీ పై వ్యవసాయ పనిముట్లు అందజేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ మహిళా రైతులు, చిన్న మరియు సన్నకారు రైతులు (5 ఎకరాలలోపు భూమి కలిగిన వారు) 50 శాతం సబ్సిడీ పొందు తారని, పెద్దకారు రైతులకు 40 శాతం సబ్సిడీ వర్తిస్తుందని ఆయన తెలిపారు. ఇప్పటివరకు యంత్రీకరణలో లబ్ధి పొందని రైతులకు ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. బ్యాటరీ/చేతి పంపులు, పవర్ ఆపరేటెడ్ స్ప్రేయర్స్, రోటవేట ర్స్, బ్రష్ కట్టర్లు, కల్టివేటర్లు, ఎంబీ ప్లౌ, కేజ్ వీల్స్ వంటి పరికరాలు ఈ పథకం కింద లభ్యం అవుతాయని తెలిపారు. ప్రత్యేకించి రోటవేటర్, కల్టివేట ర్, ఎంబీ ప్లౌ, కేజ్ వీల్స్ కావాలనుకునే రైతులు ట్రాక్టర్ ఆర్ సి తమ పేరుపై ఉండటం తప్పనిసరని చెప్పారు. దరఖాస్తుకు కావలసిన పత్రాలు: అప్లికేషన్ ఫారం, పట్టదార్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, ట్రాక్టర్ ఆర్సి (జిరాక్స్ కాపీలు). లబ్ధిదారుల ఎంపిక అనంతరం సంబంధిత పరికరాలను సరఫరా చేసే కంపెనీ పేరుతో డీడీ తీసుకోవాలని సూచించారు. పూర్తివివరాలకు రైతులు వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని మండల వ్యవసాయ అధికారి కోరారు.

## గొర్రెలు మేకలకు తప్పనిసరి టీకాలు వేసుకోవాలి

### - రైతులకు సూచించిన వెటర్నరీ డాక్టర్ అశోక్



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** మండలంలోని రైతులు, గొర్రెల కాపరులు, యజమానులు వర్షాకాలంలో గొర్రెలు, మేకలు వ్యాధి బారిన పడకుండా తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని పెద్దకొత్తపల్లి ఇన్చార్జి వెటర్నరీ డాక్టర్ అశోక్ రైతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని పెద్దకొత్తపల్లి లో గొర్రెలకు మేకలకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ మాట్లాడుతూ పెద్దకొత్తపల్లి పశువైద్యశాల, సాతాపూర్ పశువైద్యశాలలో టీకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మండలంలో సుమారు 50 వేల గొర్రెలు, మేకలు ఉన్నాయని, వాటికి అన్ని విధాలా టీకాలు వేయించుకోవాలని కాపరులు, రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఓఎస్ గంగయ్య, ఓఎస్ కరుణాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆధర్ల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ దండు నరసింహ, మాజీ జెడ్పిటిసి చంద్రయ్య యాదవ్, పిఎసిఎస్ డైరెక్టర్ చంద్రయ్య, గొర్రెల%-%మేకల సంఘం చైర్మన్ ఓర మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఏడిజేకు బార్ అసోసియేషన్ ఘన సన్మానం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కోర్టు అదనపు జిల్లా జడ్జిగా కే.అవినాష్ గురువారం బాధ్యతలు చేపట్టారు.కోర్టుకు నూతన ఏ డి జే గా కరీంనగర్ నుంచి వచ్చిన అవినాష్ కు బార్ అసోసియేషన్ సభ్యులు ఘన స్వాగతం పలికి సన్మానించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్ ఉపాధ్యక్షుడు నందు నామాజీ ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి న్యాయవాదులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో వినతిపత్రం



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** మండలంలోని మామిళ్ళపల్లి గ్రామంలో ప్రజా సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం సిపిఎం మండల కార్యదర్శి కేసుమల్ల సైదులు సమర్పించారు. రోడ్లు, డ్రైనేజీలు, వీధి లైట్లు, పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు, పంచాయతీ భవనం, ఆత్మీయ భరోసా నిధులు వంటి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**బిజినపల్లి మేజర్ న్యూస్:** ఉరి వేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గుడ్ల నర్వ గ్రామానికి చెందిన మేకల గణేష్ 32 అనే వ్యక్తి గత కొద్ది సంవత్సరాలుగా మండల కేంద్రంలో చెప్పుల దుకాణం నిర్వహిస్తున్నారు. ఇదే క్రమంలో గురువారం ఉదయం చెప్పుల దుకాణం తెరిచిన అతను చెప్పుల దుకాణం లోనే స్వెటర్కు టవల్తో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు గురువారం ఉదయం గుడ్ల నర్వ నుండి కుటుంబ సభ్యులు ఫోన్ చేయడంతో ఎప్పటికీ ఫోను ఎత్తకపోవడంతో అనుమానం వచ్చిన వారు షాపు దగ్గరికి వచ్చి చూసేసరికి స్వెటర్ కు ఉరివేసుకొని కనిపించాడని వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్కు ఫిర్యాదు చేయడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు శవాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం నాగర్కర్నూల్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు భార్య అనిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు ఆత్మహత్యకు ఆర్థిక ఇబ్బందులే కారణమై ఉండవచ్చునని అంటున్నారు మృతునికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు

## పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య యత్నం



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం రాకొండ గ్రామానికి చెందిన పి అనంతరెడ్డి ఈనెల 25న సాయంత్రం మళ్లీ మా నాన్న పై దాడి చేయడంతో మంగళవారం తెల్లవారుజామున పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అనంతరెడ్డి కొడుకు పి వెంకట్ రెడ్డి తెలిపిన వివరాలు మా సొంత భూమిలో కొందరు అక్రమంగా దౌర్జన్యంగా ఆక్రమించుకునేందుకు వస్తే మేము అడ్డుకోవడంతో ఈనెల 10న నాపై దాడి చేసి నా తలను తీవ్రంగా గాయపరిచినారు. నా భూమిలో పాతిన హద్దురాలను తొలగించడంతో మళ్లీ ఘర్షణ చేయడంతో మా నాన్న మనస్థాపం చెంది అనంతరెడ్డి ఆత్మహత్య యత్నంకు పాల్పడిన్నారు. కుటుంబ సభ్యులు హఠాత్తున ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రకు తరలించారు. గురువారం రోజున అనంత రెడ్డి పరిస్థితి నిలకడగా ఉందని తనయుడు తెలిపారు. ఈనెల 25న మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సర్వే అధికారులు సర్వే చేయడంతో ఇక్కడ ఎలాంటి బాటలేదని పట్టా భూమిలో ఈ స్థలం ఉందని నిర్ధారించారు. గతంలో మూడు నెలలు 22 తేదీన 2017 సంవత్సరం అప్పటి ఎస్సై సమక్షంలో కాసులో ఉన్న భూమిలోకి వెళ్లారాదని పత్రాలు రాసుకున్నారు. అయినప్పటికీ మళ్ళీ కొందరు మా భూమిని రక్షించి మాకు న్యాయం చేయాలని కోరారు మాపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని కోరుతున్నారు.

## ఓటర్ల జాబితా ప్రదర్శన అభ్యంతరాల స్వీకరణ



**ఊట్కూర్ మేజర్న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు, మండల పరిషత్ కార్యాలయంలో ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్ల జాబితా ఆగస్టు 28 నుంచి 30 వరకు ప్రదర్శించబడనుంది. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్ల జాబితా పై ఎవరైనా అభ్యంతరాలు తెలిపే వీలుంటుందని అధికారులు తెలిపారు. ఈ విషయమై ఆగస్టు 30న ఉదయం 11 గంటలకు మండల స్థాయిలో పొలిటికల్ పార్టీ మీటింగ్ నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీలు, మండలాధ్యక్షులు, ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా హాజరుకావాలని ఊట్కూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) ధనుంజయ గౌడ్ ప్రకటనలో తెలిపారు.

## పగుడాకుల తిరుపతమ్మ జ్ఞాపకార్థం మినీ వాటర్ ట్యాంక్ ప్రారంభం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** నారాయణపేట మండలం కోటకొండ లో స్వర్గీయ పగుడాకుల తిరుపతమ్మ జ్ఞాపకార్థం నిర్మించిన మినీ వాటర్ ట్యాంక్ ను శ్రీ వినాయక చవితి సందర్భంగా ముదిరా జు వీధి బొడ్డురాయి దగ్గర ఏర్పాటు చేసిన మినీ వాటర్ ట్యాంక్ ను ప్రారంభించారు. బుధవారం రాత్రి వేదపండి తుల పూజా కార్యక్రమం తర్వాత స్థానిక బొడ్రాయి వీధి ప్రముఖులు రిబ్బన్ కట్ చేసి ట్యాంకును ప్రారంభించారు. పగుడాకుల బాలస్వామి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకు లు ఎడ్ల రాజు, ప్రభంజన్ రావు, శీలం లక్ష్మారెడ్డి, కాల నీవాసులు బొల్లు పెద్ద నర్సింహులు, తదితరులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## మద్దూర్ మండల కేంద్రంలో భారీ వినాయకుడు



**మద్దూర్ మేజర్ న్యూస్:** మున్సిపాలిటీ కేంద్రంలో 35 అడుగుల భారీ వినాయుకుడు కొలువుదీరాడు.మండల కేంద్రానికి చెందిన బాల హనుమాన్ గణేశ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానికి పాత బస్టాండ్ సమీపంలో గణనాథుడిని ప్రతిష్టించారు.దీంతో మద్దూరు గణపయ్య రాష్ట్రంలోనే 4వ స్థానంలో,ఉమ్మడి మహబుబ్ నగర్ జిల్లా లో మొదటి స్థానంలో నిలిచాడు.గత నెల రోజుల నుంచి మహారాష్ట్రకు చెందిన కళాకారులతో మూడు పడగల నాగ శేశు, ఆరు బుజాలతో కఢ్గం, త్రిశూలం, గధ,అభయ హస్తంతో మహా విష్ణు అవతారంలో రూపొం దించారు. స్వామి వారికి యూత్ సభ్యులు బ్రాహ్మణోత్తములతోప్రత్యేక పూజ లు చేశారు.మండలంలో మొదటి సారి అతి పెద్దగా తయారు చేయించిన వినాయకుడి మంటపానికి ఓ స్కూల్,ఓ జ్యూల్లరీ దుకాణం ఓనర్లు యాడ్స్ వేసి సహకరించారు.నిలువెత్తు గణనాథుడిని చూసేందుకు పలు గ్రామాల నుంచి యువకులు.ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి దర్శించుకుంటున్నారు.

## డిజేను సీజ్ చేసిన పేట పోలీసులు




**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్న్యూస్:** మతపరమైన ఉత్సవాలలో నారాయణపేట జిల్లా పరిధిలో డీజేలకు అనుమతి లేదని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఉత్తర్వుల మేరకు నారాయణపేట పటణంలో పాత బస్టాండ్ వద్ద బుధవారం పోలీసులు డీజేను సీజ్ చేశారు. డి జే యజమాని బైరం కొండ ఈశ్వర్ డ్రైవర్ నరసింహులు ఎ పి 28 వి 4212 డీసీఎం వాహనంలో డీజే పెట్టడం జరిగింది. గతం వారం 15 రోజుల నుండి డీజేలకు అనుమతి లేదని పలు సమావేశాల్లో ఎస్పీ తెలిపి, డీజె లకు అనుమతి లేదని ఆర్డిఓ జారీ చేసిన ఆర్డర్ కాపీ ఉత్సవ కమిటీలకు ఇచ్చినా నారాయణపేటలో డీజే పెట్టడం వల్ల పోలీసులు డిజెను సీజ్ చేసి డ్రైవర్ ఓనర్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు మిలాద్ ఉన్ నబి పండుగల సందర్భంగా నారా యణపేట జిల్లా పరిధిలో డీజేలకు అనుమతి లేదని ఎవరైనా డి జే లు పెడితే సిజ్ చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. జిల్లా పరి ధిలో డీజే లను పట్టుకోవ డానికి ప్రత్యేక స్పెషల్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిం దని, అందువలన ప్రజలు సంప్రదాయ బాండ్, డప్పులు వాయిద్యాలు, చిన్న సౌండ్ బాక్సులను ఉపయోగిం చాలని ఎస్పీ తెలిపారు.

## మిస్సింగ్ అయిన వ్యక్తి దారుణ హత్య

**కోడేరు, మేజర్ న్యూస్:** కోడేరు మండల పరిధిలోని మైలారం గ్రామానికి చెందిన ఎనుముల రంగస్వామి యాదవ్ 45 హత్యకు గురైన సంఘటన వెలుగులోనికి వచ్చింది స్థానిక వివరాల మేరకు గత నెల జూలై 29న హైదరాబాద్ వెళ్తున్నానని భార్య అరుణకు చెప్పి వెళ్లిపోయారు నాలుగైదు రోజులు అయినా ఇంటికి రాకపోవడంతో భార్య అరుణ కోడేరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు దాదాపు 22 రోజులు దర్యాప్తు చేపట్టారు తాజాగా బల్మూర్ మండలం మైలారం గ్రామ సమీపంలో ఆయనను హత్య చేసి పాతిపెట్టినట్లు పోలీసులు నిర్ధారించారు ఈ హత్యకు అచ్చంపేట ప్రాంతానికి చెందిన వారని సమాచారం అయితే ఆయన ఎందుకు కిడ్నాప్ చేసి హత్య చేశారన్న విషయం ఇంకా స్పష్టంగా తెలియాల్సి ఉంది వ్యాపార సంబంధం తగాదాలు ఉన్నాయా లేక ఇతర కారణాలు ఉన్నాయా అనే దానిపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు ఈ సంఘటనపై గ్రామంలో తీవ్ర విషాదగాయలు అల్ముకున్నాయి మృతునికి ఇద్దరు కుమారులు కూతురు ఉన్నారు.

## చిన్నకొత్తపల్లి గ్రామపంచాయతీ ఓటర్ల జాబితా విడుదల

### - ప్రజలు వివరాలు చెక్ చేసుకోవాలని మాజీ సర్పంచ్ బచ్చన్న విజ్ఞప్తి



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** మండలంలోని చిన్నకొత్తపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ భవనం ముందు ఓటర్ల జాబితాను గురువారం మాజీ సర్పంచ్ బచ్చన్న గ్రామ ప్రజలతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే వార్డులో తల్లిదండ్రులు ఉండి, మరొక వార్డులో పిల్లల పేర్లు ఉన్నట్లయితే ఈనెల 29, 30 తేదీలలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఎర్రన్నకు తెలియచేయాలని సూచించారు. ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు ఉంటే గ్రామపంచాయతీ అధికారులకు తక్షణమే సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పూలదండి మల్లాజీ, గంటే లింగం, రాముడు, బాలరాజు, మంగళగిరి రాజు, గువ్వలు ఉషన్న, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ రాయితీ పై వ్యవసాయ పరికరాలు : ఏవో గుండూర్ అనిల్

**లింగా, మేజర్ న్యూస్:** వ్యవసాయ పనిముట్లకై వివిధ గ్రామాల రైతులు దరఖాస్తు చేసుకోవాలని గుండూర్ అనిల్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మేకనైజేషన్ పథకంలో భాగంగా రైతులకు సబ్సిడీ పై అందించే వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీ, మహిళ రైతులకు 50 సబ్సిడీ, ఇతర రైతులకు 40 సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. సబ్సిడీలో అందించే పరికరాలు బ్యాటరీ స్ప్రేయర్లు,పవర్ స్ప్రేయర్లు/పంపులు, రోటవేటర్లు, సీడ్ కమ్ ఫెర్టిలేజర్ డ్రిల్లులు, డిస్క్ హ్యారో/కల్టివేటర్/ఎంబి ఫ్లావ్/కేజీ వీల్, పవర్ వీడర్లు, బ్రష్ కటర్లు, పవర్ టీల్లర్లు, మొక్క జొన్న షెల్లెర్లు, స్ట్రా బేలర్ వ్యవసాయ పరికరాలు అందుబాటులో ఉన్నాయని తేలిపారు. ఇట్టి పరికరాల కోసం రైతులు ధరఖాస్తు ఫారం, ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం, ట్రాక్టర్ సంబంధించిన పరికరాలకు ఆర్సి జిరాక్స్,బ్యాంక్ పాస్ పుస్తకం, రెండు పాస్ ఫోటోలు,సాయిల్ హెల్త్ కార్డ్ (భూసార పరీక్ష పత్రం)తప్పని సరిగా జతపరచి సంబంధిత రైతు వేదిక లోని క్లస్టర్ ఏఈఓ అధికారి వద్ద దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇట్టి అవకాశాన్ని రైతుల సద్వినియోగ పరుచుకోవాలని కోరారు.

## ట్రాఫిక్ నియమాలు ఉల్లంగించిన వారికీ జరిమానాలు విధించాలి

### - జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** పోలీస్ కామాండ్ కంట్రోల్ రూమ్ లోని సీసీ కెమెరాల ద్వారా ట్రాఫిక్ నియమాలను ఉల్లంగించిన వారికీ తప్పకుండ ఈ చలాన్ జరిమానాలు విధించాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు, ఐపీఎస్ పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. జిల్లా ఎస్పీ కార్యాలయం లోని పోలీస్ కామాండ్ కంట్రోల్ రూమ్ లోని సీసీ కెమెరాల పని తీరును పరిశీలించారు. అందులో గద్వాల్ పట్టణం సీసీ కెమెరాలు కామాండ్ కంట్రోల్ రూమ్ లో విసిబుల్ అవుతున్న వివరాలు, ట్రాఫిక్ నియమాలు ఉల్లంగించిన వారికీ విదిస్తున్న జరిమానాలు, తదితర వివరాలను సిబ్బంది ఎస్పీ కి వివరించారు. ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ కామాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా ట్రాఫిక్ నియమాలు ఉల్లంగించిన వారికీ తప్పకుండ జరిమానాలు విధించడం తో పాటు ఆ ఏరియాలలో లా %డ%ఆర్డర్ వంటి విషయాలను ముందస్తుగా గుర్తించి సంబంధిత పోలీస్ అధికారులకు తెలియజేయాలనీ, అలాగే గణేష్ ఉత్సవాలను, నిమజ్జనం జరిగే రోజులలో ఊరేగింపు లను పోలీస్ కామండ్ రూమ్ ద్వారా విక్షించి లా %డ%ఆర్డర్ కు సంబందించిన విషయాలను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులకు తెలియజేసేలా ఉండాలని అన్నారు. అలాగే పోలీస్ కామాండ్ కంట్రోల్ రూమ్, ఐటీ, సైబర్ క్రైమ్ విభాగాలలో కార్యాలయాల లో పరిసరాలను పరిశీలించి సంబంధిత టేబుల్స్, కంప్యూటర్స్ పరికరాలను నిత్యం శుభ్రపరచుకోవాలని, కార్యాలయం లోని రికార్డ్స్, పరిశుభ్రత 5 ఎస్ కు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఎస్పీ వెంట డీసీ ఆర్బీ ఎస్సై స్వాతి, సీసీ లోహిత్, ఆయా విభాగాల సిబ్బంది ఉన్నారు.

## విద్యతోనే సమాజాభివృద్ధి



### - మెరుగైన వసతులు అవసరం - అంకితా బావ సేవలతో ఫలితాలు
### - సామాజిక మార్పుకు కృషి - అడ్డాకల్ ఎంఈఓ వెలిశెట్టి కురుమూర్తి

**పాలమూరు మేజర్ న్యూస్:** విద్యతోనే సమాజ అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందుకు ప్రాధాన్యత ఇవ్వాలి. పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు మెరుగు పడాలి. ఉపాధ్యాయ విధుల పట్ల క్రమశిక్షణ, అంకితభావ సేవలతో ఫలితాలు సాధించ వచ్చని, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ తన వంతు బాధ్యతగా సామాజిక మార్పు కోసం కృషి చేస్తానని అడ్డాకల్ ఎంఈఓ వెలిశెట్టి కురుమూర్తి అభిప్రాయం వ్యక్తం చేశారు. పదవి విరమణ చేయనున్న సందర్భంగా 37 ఏళ్ల విద్యారంగ సేవల్లో జీవశాస్త్రం ఉపాధ్యాయులుగా, ప్రధానోపాధ్యాయులుగా, మండల విద్యాశాఖ అధికారిగా తాను అందించిన సేవలు, అనుభవాలను సూర్య తెలుగు దినపత్రిక విలేకరితో పంచుకున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ వనపర్తి జిల్లా శ్రీరంగాపురం (ప్రస్తుతం మండలం) గ్రామం మధ్యతరగతి వ్యవసాయ కుటుంబానికి చెందిన అమ్మ మైసమ్మ, నాన్న బీసన్న ప్రోత్సాహంతో గ్రామంలోని యుపిఎస్, జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి వరకు చదువుకున్నట్లు తెలిపారు. వనపర్తిలో ప్రభుత్వ వసతి గృహంలో ఉంటూ 9నుండి 10 వరకు ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బైపిసి, ఆర్ఎల్‌డిలో బీఎస్సీ డిగ్రీ 1985లో పూర్తి చేశారు. కబడ్డీ, వాలీబాల్ ఆటల్లో చురుగ్గా పాల్గొంటూనే చదువుల్లోను ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులతో ప్రత్యేకత చాటు కున్నారు. చదువు అంటే మహా ఇష్టం: 1986 లో జీవ శాస్త్రం బీఈడీ పూర్తి చేసి, 1988 డీఎస్సీలో మాడుగుల మండల్ నాగిళ్ల యుపిఎస్ హెడ్మాస్టర్‌గా ఉద్యోగం సంపాదించారు. ఉద్యోగం వచ్చిన ప్పటికీ చదువుపై అత్యంత ఆసక్తి ఉండడం వల్ల ఇన్ సర్వీస్‌లో ఉస్మానియా యూనివర్సిటీలో ఆర్గానిక్ కెమిస్ట్రీలో ఎమ్మెస్సీ పూర్తి చేశారు. ఆ తరువాత గుంటూరు నాగార్జున యూనివర్సిటీలోనూ దూర విద్యలో ఎం.ఎ.ఇంగ్లీష్ పూర్తి చేశారు. ఉద్యోగ వృత్తిలో ఉంటూనే పీజీ చదువుల్లో రెండు పట్టాలు పొందటం చదువుపట్ల ఆయనకున్న మమకారాన్ని తెలియజేస్తుంది. ప్రధానోపాధ్యాయులుగా విశిష్ట సేవలు .. ఉమ్మడి మహబూబ్ నగర్లో 1993 వరకు గోపాల్ పేట్ మండలం ఏదుల హై స్కూల్ లో ,2001వరకు పానగల్ మండలం రేమద్దుల హైస్కూల్లోమూఢనమ్మకాల నిర్మూలనకు కృషి చేసి అప్పటి ఎమ్మెల్యే ప్రస్తుత మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా సైన్స్ లాబ్ ఏర్పాటు చేశారు. 2008 వరకు మదనాపూర్ జడ్పీహెచ్ఎస్, పదోన్నతి ద్వారా 2009 వరకు మహబూబ్ నగర్ ఎదిర జడ్పీహెచ్ఎస్‌లో విధులు నిర్వహించారు. 2015 వరకు పని చేసిన గాజులపేట్ జడ్.పి.హెచ్.ఎస్ కాంపౌండ్ వాల్, అదనపు భవనం, తరగతి గదులు, బోరు, భవనానికి పెయింటింగ్, సంఘసంస్కర్తల చిత్రపటాలు వేయించి విద్యార్థులను పాఠశాలకు ఆకర్షింప చేశారు. 2018 వరకు కొత్తకోట మండలం,కొన్నూరు పాఠశాల భవనానికి కలరింగ్, వాటర్ ట్యాంకు ఏర్పాటు చేశారు. 2023 వరకు కోయిలకొండ మండల్ వింజమూర్ పాఠశాల ఉత్తమ ఫలితాల సాధనకు ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించి ప్రతి ఏట 100శాతం ఫలితాలు సాధింప చేశారు. ఫలితంగా మన ఊరు మన బడి పథకం కింద 60 లక్షలు, ఎమ్మెల్యే నిధుల కింద 25 లక్షలు, కిచెన్ షెడ్డు, మూత్రశాల, మరుగుదొడ్లకు 15 లక్షలు, అటల్ టింకరింగ్ ల్యాబ్ తొమ్మిది లక్షలు మంజూరు చేయించి పాఠశాల అభివృద్ధికి కృషి చేశారు. బదిలీపై కందూరు హై స్కూల్ వెళ్లారు.2025అడ్డాకల్ ఎంఈఓగా సేవలందించి ఈ నెల 31న ఉద్యోగ విరమణ చేయనున్నారు. అంకితా భావ సేవలతో ఫలితాలు : దేశ భవిత తరగతి గదుల్లో నిర్మాణం అవుతుందని కొఠారి కమిషన్ చెప్పింది. పిల్లల భవిష్యత్తుకు పునాది వేయగలిగే అతి ఉన్నతమైనది ఉపాధ్యాయ వృత్తి. విధుల పట్ల శ్రద్ధ, క్రమశిక్షణ అవసరం.అంకిత భావం తో పనిచేస్తే ఉత్తమ ఫలితాలు వస్తాయని ఆచరించి చూపారు. 37 ఏళ్లలో పాఠశాల ప్రార్థనకు ఆలస్యంగా వెళ్లిన రోజు లేదని చెప్పారు. సమయ పాలనతో తరతులకు కేటాయించిన పీరియడ్లను నిర్లక్ష్యం చేయనందునే ఉపాధ్యాయుల సహకారంతో పనిచేసిన ప్రతి చోట ఉత్తమ ఫలితాలు, విద్యార్థుల నమోదు సంఖ్య పెంచగలిగారు. ప్రధానోపాధ్యాయుని పనితనంతో ఇతర ఉపాధ్యాయులంతా చక్కగా పనిచేయగలరని నిరూపించ గాలిగారు. హెడ్మాస్టర్ గా పనిచేసినంత కాలం రాజీ పడకుండా వారంలో మూడు రోజులు గ్రుడ్డుతో పాటు పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం అందించి పిల్లల సంఖ్య పెంచి విద్యార్థులు, తల్లిదండ్రులు మన్ననలు పొందారు. గాజులపేట పాఠశాలలో ఏపుగా పెరిగిన 10 టేకు చెట్లు , ఆయా పాఠశాలలో మొక్కల పెంపకం,మంచినీటి సదుపాయం, భవనాలకు పెయింటింగ్, చిత్రపటాలు, కిచెన్ షెడ్లు, బాల బాలికలకు వేరువేరుగా మూత్రశాల మరుగుదొడ్ల ఏర్పాటు చేయడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. విద్యార్థులకు శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించేందుకు పనిచేసిన ప్రతిచోట సైన్స్ ల్యాబ్ లు ఏర్పాటు చేశారు. విద్యార్థులకు పర్యావరణం అవగాహన కలిగేలా పచ్చదనం, పరిశుభ్రతకు నిలయంగా విద్యాలయాలను తీర్చిదిద్ది గుర్తింపు తెచ్చు కున్నారు. విద్యా వసతులు మెరుగుపడాలి.. ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యా వ్యవస్థ బాగుపడాలంటే విద్యాభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి. కొఠారి కమిషన్ ప్రకారం కేంద్ర బడ్జెట్‌లో ఆరు శాతం, రాష్ట్ర బడ్జెట్లో 20 శాతం నిధులు కేటాయించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు పెంచి. ఖాళీలు భర్తీ చేసినప్పుడే విద్యాప్రమాలు మెరుగుపడతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఉద్యోగ విరమణ అనంతరం విద్యార్థులు, యువత, మహిళలు, కార్మిక సంక్షేమం లక్ష్యంగా సామాజిక మార్పు కోసం పనిచేస్తానని పేర్కొన్నారు.

## పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి : జిల్లా ఎస్పీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** గణేష్ ఉత్సవాలను మిలాదిన్ నబీ పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలని నారాయణపేట జిల్లా ఎస్పి యోగేష్ గౌతం అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు మరియు మిలాద్ ఉన్ నబి పండుగల శోభయాత్ర వచ్చే నెల ఐదో తేదీన ఉన్నందున జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ గురువారం ఉదయం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో హిందూ ముస్లిం మత పెద్దలతో శాంతి సమావేశం నిర్వహించి ప్రజ లంతా కుల మతాలకతీతంగా శాంతియుతంగా తమ పండు గలు జరుపుకోవాలని ఎస్పీ గారు కోరారు. ఈ సందర్భం గా నారాయణపేట టౌన్ లో 5, 6 వ తేదీలో గణేష్ శోభ యాత్ర నిర్వహించడం జరు గుతుందని,మిలాద్ ఉన్ నబి పండుగ ర్యాలీ 8 తేదీన నిర్వహించడం జరుగుతుం దని మత పెద్దల అంగీకా రంతో తెలిపారు. పండుగలు శాంతియుతంగా సోదరా భావంతో జరిగేందుకు తమ వంతు సహకారం అందిస్తా మని హిందూ ముస్లిం మత పెద్దలు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మత పెద్ద లకు తీసుకున్న నిర్ణయానికి హర్షం వ్యక్తం చేశారు. అలాగే శోభాయాత్ర సమయంలో జెండాలు కట్టే టప్పుడు తమ కు సమాచారం అందిస్తే పోలీ సుల ఆధ్వర్యంలో ఇరు మతాల నుండి 5 మంది మత పెద్దలు ఉండి తమ జెండాలను ఏర్పాటు చేసు కోవాలని అందుకు పోలీస్ సహకారం ఉంటుందని తెలిపారు. జెండాల ఏర్పాటు లో పిల్లల ప్రమేయం ఉండ కుండా చూసుకోవాలని ఎస్పీ గారు తెలిపారు. జెండాలు తీయని పక్షంలో మున్సిపాలి టీ అధికారులచే తీయించడం జరుగుతుందని ఎస్పీ తెలి పారు.నారాయణపేట జిల్లా లో శాంతి భద్రతల పరిరక్షణ లో భాగంగా డీజేలను నిషే ధించడం జరిగిందని అందుకు ప్రతి ఒక్కరి సహకారం అవ సరమని, పోలీసులకు తమ సహకారం అందించాలని ఎస్పీ కోరారు. అలాగే జిల్లా లో ఉత్సవాలకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎక్కడ ఎలాంటి అవాంఛనీ య సంఘటనలు జరగ కుండా పటిష్ట చర్యలు తీసు కోవడంతోపాటు పూర్తి స్థాయిలో నిఘ ఏర్పాటు చేయడం జరిగిందని, తెలిపారు. ఎవరైనా అల్లర్లు సృష్టించాలని చూస్తే ఉపేక్షిం చేది లేదని వారిపై చట్ట ప్రకా రం కఠిన చర్యలు తీసుకుం టామని చెప్పారు.ఈ సమా వేశంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హూల్ హాక్, డీఎస్పీ నల్లపు లింగయ్య, సి ఐ లు శివశంకర్, రామ్ లాల్, హిందూ ముస్లిం మత పెద్దలు, అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## బషీర్బాగ్ అమరవీరులకు ఘన నివాళులర్పించిన మదనాపురం సిపిఎం పార్టీ కమిటీ



**మదనాపురం మేజర్ న్యూస్:** బషీర్బాగ్ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించిన సిపిఎం పార్టీ మదనపురం మండల కమిటీ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి. వెంకట్ రాములు మాట్లాడుతూ ఆనాడు కమ్యూనిస్టులు నాయకత్వంలో పెద్ద ఉద్యమాలు చేయబట్టే, ఆస్తులు కాపాడబడ్డాయి. ధరలు పెరగకుండా ప్రైవేటుకు సంస్థలను అమ్మకుండా ఆపగలిగాము.అందుకే ఆనాటి విద్యుత్ పోరాట స్ఫూర్తితో తిరిగి ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం నేడున్నది. విద్యుత్ ఆధునిక మానవుడి జీవితంలో భాగమైంది. స్వాతంత్ర్యం సిద్ధించిన నాటి నుండీ దేశ ప్రజలకు అవసరమైన విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి ఏ ఒక్క (ప్రైవేటు కంపెనీ కూడా ముందుకు రాలేదని మనందరికీ తెలుసు. ప్రభుత్వరంగ సంస్థలే విద్యుత్తును ఉత్పత్తి చేస్తూ ప్రజలకు, ముఖ్యంగా వ్యవసాయంలాంటి కీలక రంగాలకు, సేవా రంగాలకే కాకుండా. ప్రైవేటు పరిశ్రమలకు కూడా సరఫరా చేస్తున్నాయి. కానీ ప్రపంచబ్యాంకు సంస్కరణలలో భాగంగా విద్యుత్ రంగాన్ని ప్రైవేటుపరం చేయడానికి తొలుత ఏపీఎస్ఈబీని మూడు ముక్కలుగా చేసారు. నాలుగేండ్ల పాటు ప్రతి సంవత్సరం 15 శాతం విద్యుత్ ఛార్జీలు పెంచడానికి ఒప్పందాలు జరిగాయి. అందులో భాగంగా మొదటి దఫా ఛార్జీల వడ్డన 2000 సంవత్సరంలో జరిగింది. మిలీనియం ప్రారంభ సంవత్సరంలో వీటికి వ్యతిరేకంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తొమ్మిది వామపక్ష. పార్టీలు ప్రజా సంఘాలు పాల్గొన్నాయి ఆనాటి పోరాట ఫలితమే ఈనాడు రైతులకు పేదలకు ఉచిత విద్యుత్ అందుతుంది కార్యక్రమం... సిపిఎం పార్టీ మండల నాయకులు ... మనీ వర్ధన్. చిరంజీవి. సత్యనారాయణ . సుధాకర్. మొగిలి. టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు. చాంద్ పాషా కడగట్ల మల్లేష్ . ఎద్దుల లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు

## చిలకల వాగులో కొట్టుకుపోయిన బైక్ త్రుటిలో తప్పిన ప్రాణాపాయం

### - హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని గ్రామస్తుల డిమాండ్

**ఉప్పునుంతలమేజర్ న్యూస్:** ఉప్పునుంతల మండలం దాసర్లపల్లి గ్రామానికి చెందిన రొడ్డ సైదులు తృటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. తన పని నిమిత్తం ఉప్పునుంతల మండల కేంద్రానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో స్వగ్రామానికి బయలుదేరాడు. ఈ క్రమంలో చిలకల వాగు వద్దకు చేరుకున్న సమయంలో వాగులో అకస్మాత్తుగా నీటి ప్రవాహం పెరగడంతో అతను ప్రయాణిస్తున్న మోటార్‌సైకిల్‌తో సహా కొట్టుకుపోయాడు. అయితే అదృష్టవశాత్తు చాకచక్యంగా ఈదుకుంటూ బయటపడటంతో ప్రాణాపాయం తప్పించుకున్నాడు. ఈ ఘటనతో గ్రామస్తులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. వాగులో నీరు ఉధృతంగా ప్రవహించే సమయంలో బారికేడ్లు ఏర్పాటు చేయాలని, అలాగే పర్యవేక్షణ కోసం కాపలాదారులను నియమించాలని వారు కోరుతున్నారు. ఇకపై ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని మామిళ్లపల్లి, దాసర్లపల్లి గ్రామస్థులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## మానవత్వం చాటుకున్న 108సిబ్బంది

**తెలకపల్లి మేజర్‌న్యూస్:** తెలకపల్లిమండలంలోని పరిధిలోని దాసుపల్లి చెరువు వద్ద గురువారం బైకుపై వస్తున్న వ్యక్తి అదుపుతప్పి కింద పడి గాయాల పాలయ్యాడు, సమాచారం తెలుసుకున్న 108 సిబ్బంది బాధితున్ని నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, చిలువేరు గ్రామానికి చెందిన ఆంజనేయులుగా గుర్తించారు, బాధితుడు దగ్గర 5000రూపాయల నగదు, స్మార్ట్ ఫోన్ ఉండగా వాహన సిబ్బంది ఈ ఎం టీ గణేష్, పైలట్ రాముడు తీసుకొని విధుల్లో ఉన్న డాక్టర్, అవుట్ పోస్టింగ్ సిబ్బందికి అందజేశారు, అనంతరం బాధితుని కుటుంబానికి సమాచారం అందజేశారు

## పరిశ్రమల్లో స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలని నేడు కలెక్టరేట్ ముందు ధర్నా : సిఐటియు

**పాలమూరు మేజర్ న్యూస్:** జిల్లాలో భూములు కోల్పోయిన స్థానికులకు పరిశ్రమల్లో ఉపాధి కల్పించి ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నేడు కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తున్నామని సిఐటి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ కురుమూర్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు

## బిల్లులు వసూలు చేసే సిబ్బందికి.. తనిఖీ చేసేబాధ్యతల

**దేవరకద్ర మేజర్ న్యూస్ :**.దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో ఇంటి టాక్సు నల్ల బిల్లులు ప్రతిరోజు వసూలు చేసే సిబ్బందికి మున్సిపల్ అధికారులు వారికి ప్రతిరోజు హాస్టల్ కు వెళ్లి అక్కడ విద్యార్థులు తినే ఆహారాలను సామాగ్రిని తనిఖీ చేయాలని అదేంచారు. గురువారము ఆ సిబ్బంది హాస్టల్ కి వెళ్లి అక్కడ విద్యార్థులు చేస్తున్న టిఫిన్ ను అలాగే సామాగ్రిని తనిఖీ చేశారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక పత్రికా విలేకరులు అక్కడికి వెళ్లి వారిని అడగగా మాకు పై అధికారి ప్రతిరోజు హాస్టల్ ను తనిఖీ చేయాలని చెప్పడం జరిగిందని వారు తెలిపారు. వారు కేవలం కాంట్రాక్టు కింద పని చేసే సిబ్బందికి హాస్టల్ పని చేసే అధికారం వారికి ఎక్కడిది అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వారు ఏమైనా అధికారుల ఎలా అని ప్రజలు ఆడుతున్నారు. మున్సిపల్ అధికారులు తనిఖీ చేయడానికి వెళ్లకుండా కేవలం పనిచేసే సిబ్బందిని తనిఖీకి పంపడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇకముందు అలా జరగకుండా ఉండేందుకు వారు చేసే పనిని వారికి అప్పగించాలని అధికారులను వెళ్లి తనిఖీ చేస్తే బాగుంటుందని ప్రజలు అంటున్నారు.

## చౌడూరులో ఫీవర్ సర్వే



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల వైద్యాధికారి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది మండల పరిధిలోని చౌదార్, రంగంపల్లి గ్రామాలలో ఫీవర్ సర్వేలను నిర్వహించి, ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి,అవసరమైన వారికి మందులు సలహా సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వైద్య కేంద్రం సూపర్వైజర్ శ్రీనివాస్, నాయకులు షబ్బీర్, అమరేశ్వర్, షెబ్బిల్ వైద్య సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి భగవాన్ బలరామ జయంతి ఉత్సవాలు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణ పేట జిల్లా కేంద్రంలో భగవాన్ బలరామ జయంతి ఉత్సవాలు 29వ తేదీ అనగా శుక్రవారం నుండి వారం రోజుల వరకు రైతు ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు ఇట్టి వారోత్సవాలకు నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక తోపాటు అదేవిధంగా ఆర్ఎస్ఎస్ ముఖ్య నాయకులు డాక్టర్ మధన్ మోహన్ రెడ్డి ఇట్టి వారోత్సవాలు కు హాజరవుతారని సంఘం నాయకులు తెలిపారు జిల్లాలోని రైతులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు

## రోడ్డు ప్రమాదంలో డిఆర్డిఓ ఉద్యోగి మృతి



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** రోడ్డు ప్రమాదంలో డిఆర్డిఓ ఉద్యోగి మృతి చెందిన సంఘటన కూచూరులో చోటుచేసుకుంది.ఎస్ఐ విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కూచూర్ గ్రామానికి చెందిన బసిరెడ్డి యాదగిరి(45) బెంగళూర్ డిఆర్డిఓలో సెక్యూరిటీ గార్డుగావిధులు నిర్వహిస్తున్నారు, యాదగిరి కుటుంబం జిల్లా కేంద్రంలో నివాసం ఉంటున్నారు. కాగా వారం రోజుల సెలవుపై వచ్చిన యాదగిరి,సొంత పని విషయంపై స్వగ్రామం కూచూరుకు ఈనెల 27వ,తేదీన వచ్చి తన పని ముగించుకొని తిరిగి జిల్లా కేంద్రానికి రాత్రి 11గంటల సమయంలో తన ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు, మండల పరిధిలోని రుద్రారం సమీపంలో అదే గ్రామానికి చెందిన పిట్టల సత్యనారాయణ తన ద్విచక్ర వాహనంతో అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ యాదగిరిని ఢీకొట్టగా యాదగిరి తలకు బలమైన గాయాలయి అక్కడికక్కడే మృతి చెందినట్లు యాదగిరి భార్య లలిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

## గ్రామాలలో కొలువుదీరిన గణనాథులు



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** వినాయక చవితి వేడుకలు ప్రారంభం కావడంతో మండల పరిధిలోని అన్ని గ్రామాలలో మండపాలలో ప్రత్యేక ఆకర్షణగా, వినూత్న రూపాలలో, కోలాహలంగా గణనా థులు బుధవారం కొలువుదీరారు. 3రోజు లు, 5రోజులు, 7 రోజులు, 9రోజులు, 11 రోజులపాటు స్వామివారికి పూజలు నిర్వహించి నిమజ్జనం చేయనున్నారు. ఈసందర్భంగా కొన్ని ఉత్సవ కమిటీల నిర్వాహకులు ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేయగా,కొన్ని కమిటీలు భక్తులకోసం అన్న ప్రసాదాలను వితరణ చేయనున్నారు. కాగా మండపాల దగ్గర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఉత్సవ కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎస్సై విక్రమ్ పేర్కొన్నారు

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు శివ



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు అండర్-16విభాగంలో మండల పరిధి లోని యన్మన్ గండ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ,తరగతి చదువుతున్న శివఅనే విద్యార్థి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వనజ గురువారం తెలిపారు. ఈ నెల 30,31వ తేదీలలో పాలమూరు యూనివర్సిటీలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో శివ పాల్గొననున్నాడు.ఈ సందర్భంగా విద్యార్థి శివను పాఠశాల పిడి మేరీ పుష్ప,ఉపాధ్యాయుల బృందం,విద్యార్థులు అభినందించారు.

## ఓటరు జాబితా విడుదల



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మండల పరిధి లోని 42గ్రామ పంచాయతీల ఓటరు జాబితా ను,పోలింగ్ స్టేషన్ జాబితాను గురువారం ఎంపీడీవో జయరాం నాయక్ విడుదల చేశారు.మండల పరిధిలోని అన్ని గ్రామాల ఓటరు జాబితాను మండల పరిషత్ కార్యాలయం నోటీస్ బోర్డులో ఉంచారు.ఈ జాబితాలను ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆ గ్రామ ఓటరు జాబితాను నోటీసు బోర్డులో ప్రజల చూసుకునే విధంగా ఉంచారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ విడుదల చేసిన ఓటరు జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 29,30వ,తేదీలలో తెలపవచ్చని, ఈనెల 30వ తేదీన మండల పరిధిలోని అన్ని రాజకీయ పార్టీ నాయకులతో ఓటరు జాబితాపై సమావేశం ఉంటుందని,సరిచేసిన తుది ఓటరు జాబితాను వచ్చేనెల 2వ,తేదీన విడుదల చేస్తామని ఆయన తెలిపారు.

## రెండు ఇళ్లల్లో చోరీ

**గోపాలపేట మేజర్ న్యూస్ :** హరిజనవాడలో రెండు ఇళ్లల్లో చోరీ జరిగిందని ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు గ్రామానికి చెందిన భరాన్ చంద్రకళ తన తల్లి గారి ఇల్లు అయినా మల్లేపల్లికి వెళ్ళింది ఇంట్లో ఎవరు లేని గుర్తించిన దొంగలు రాత్రి పగలగొట్టి ఇంట్లోకి వెళ్లి ఇంట్లో ఉన్న ఇనుప పెట్టెలో మూడు వేల రూపాయలు రెండు తులాల వెండి ఆభరణాలు ఎతికెళ్లారని ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు అదే విధంగా వాళ్ళ ఇంటి పక్కన ఉన్న బురాన్ రేణుక ఇంట్లో ఇంటి తలుపులు పగలగొట్టి బీరువాలో ఉన్న 20,000 వేలరూపాయలు నగదు దొంగిలించారని ఫిర్యాదు చేయగా కేసులు నమోదు చేసుకుని డాగ్స్ స్క్వాడ్ క్లూస్ ద్వారా తనిఖీ చేసినట్లు ఎస్సై తెలిపారు

## విద్యుత్ అమరులకు ఘన నివాళులు



**పాలమూరు మేజర్‌న్యూస్:** సిపిఎం ఆధ్వర్యంలో గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఆపార్టీ కార్యాలయంలో విద్యుత్ అమరవీరుల చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లె గోపాల్ మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రితం 9 వామపక్ష పార్టీలు చేసిన పోరాట ఫలితమే నేడు ప్రజలు ఉచిత విద్యుత్ పొందుతున్నారని,శ్రామికుల కష్టార్జితంతో స్థాపించిన ప్రభుత్వ రంగ సంస్థలను ఆ నాటి ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు సంస్కరణల్లో భాగంగా విద్యుత్ రంగాన్ని ప్రైవేటుపరం చేయడానికి ప్రయత్నాలు చేసిందని గుర్తు చేశారు. ఇదే స్ఫూర్తితో ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం పోరాటం చేయాలని కోరారు. నవతెలంగాణ మేనేజర్ కార్తీక్,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి రాజ్ కుమార్, ప్రశాంత్, ప్రవీణ్ భాస్కర్ భరత్ పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం.. కేసు నమోదు



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** వ్యక్తి అదృశ్యమైన సంఘటన మండల పరిధిలోని దేపల్లెలో చోటుచేసుకుంది. ఎస్సై విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా,నవాబుపేట్ మండలం, నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎండి తాజుద్దీన్(37) అనే వ్యక్తి తన భార్య గౌసాబీతో కలిసి తన భార్య చెల్లెలు సొంత గ్రామమైన మండల పరిధిలోని దేపల్లెకు ఈనెల 26వ,తేదీన వచ్చారు.అదే రోజు రాత్రి సడ్డకులు తాజుద్దీన్,రషీద్ లు మద్యం సేవించి గొడవపడినారు.కాగా ఈనెల 27వ,తేదీ తెల్లవారుజాము నుండి తాజుద్దీన్ ఎవరికి చెప్పకుండా ఎక్కడికో వెళ్లిపోయాడు,దేపల్లి పరిసర ప్రాంతాలలో వెతికిన ఆచూకీ లభించనందున తాజుద్దీన్ తండ్రి ఖాజా మైనుద్దీన్ గురువారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై విక్రమ్ తెలిపారు.

## ఘనంగా వినాయక చవితి సంబరాలు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం లో బుధవారం రోజు వినాయక చవితి పండుగను ఘనంగా సాంప్రదాయబద్ధంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో వీధి వీధికి వినాయక విగ్రహాలను ప్రతిష్టించారు విగ్రహాల వద్ద కార్యకర్తలు మహిళలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనిపూజారులచే ప్రత్యేక పూజలు చేయించారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు పర్యావరణం కాపాడేందుకు మట్టి విగ్రహాలను కొన్నిచోట్ల ప్రతిష్టింపజేశారు

## ఖిలాఘనపూర్ ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన వల్లూరు వెంకటేష్



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** గురువారం రోజు ఖిలాఘనపూర్ ఎస్సైగా వల్లూరు వెంకటేష్ పదవి బాధ్యతలు స్వీకరించారు. గురువారం రోజు ఖిలాఘనపూర్ నూతన ఎస్సై వల్లూరు వెంకటేష్ జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని శాంతి భద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వల్లూరు వెంకటేష్ జోగులాంబ గద్వాల పోలీసు కార్యాలయంలో ఎస్సైగా విధులు నిర్వహిస్తూ ఖిలాఘనపూర్‌కు బదిలీపై వచ్చారు. శాంతిభద్రతల పరిరక్షణకు వనపర్తి పట్టణ ప్రజలు సహకరించాలని నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరిస్తూ ఆమె ప్రజలను కోరారు.

## అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**బిజినపల్లి మేజర్ న్యూస్** మండలం, పరిధిలోని పాలెం. శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ అటానమస్ కళాశాలలో కామర్స్ విభాగంలో ఒక అతిథి అధ్యాపక పోస్టు ఖాళీగా ఉందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రాములు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ అన్ని అసలు(%శీతీఱస్త్రఱఅaశ్రీ%) సర్టిఫికెట్లతో ఈ నెల 29వ తేదీ (శుక్రవారం) ఉదయం10:00 గంటలకు కళాశాలలో జరిగే ఇంటర్వ్యూకు నేరుగా హాజరుకావాలని కోరారు. కనీస అర్హత: పీజీలో 55% మార్కులు సాధించినవారు. ప్రాధాన్యత: %పీజుు/నుుు/పీుు% లేదా %ూష్ట.ణ%. అర్హత కలిగిన వారికి. అవకాశం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు

## మిషన్ భగీరథ నీరు అందక ఎండుతున్న గొంతులు



**మక్తల్ మేజర్ న్యూస్** మున్సిపాలిటీ పరిధిలో గత నెల రోజులుగా ప్రజలు మిషన్ భగీరథ తాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాజీ ఎంపిటిసి జి.బలరాంరెడ్డి ఆరోపించారు. దాదాపు 25 వేల జనాభా కలిగిన మక్తల్ మున్సిపాలిటీలో మిషన్ భగీరథ తాగునీరు ప్రతిరోజు సరఫరా చేయవలసి ఉన్నప్పటికీ వారంలో ఒకటి రెండు రోజులు మాత్రమే తాగునీటి సరఫరా చేస్తున్నారన్నారు. దీంతో ప్రజలు తాగేందుకు నీరు లేక కలుషిత నీటిని తాగే పరిస్థితి నెలకొందన్నారు. ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలకు శుద్ధమైన తాగునీటిని అందించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.స్థానిక మున్సిపల్ కమిషనర్ ఈ విషయమై పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో మిషన్ భగీరథ గ్రిడ్ అధికారులు కూడా నీటిని సక్రమంగా అందించడం లేదన్నారు. ఈ విషయమై ప్రజలు ఎన్ని ఫిర్యాదులు చేసినప్పటికీ ఫలితం లేకపోయింది అన్నారు. దీంతో గత నెల రోజులుగా ప్రజలు కలుషితనీటిని తాగుతూ అనేక రోగాలకు గురవుతున్నారని బలరాంరెడ్డి అన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు స్పందించి పట్టణ ప్రజలకు తాగునీటిని అందించాలని, లేనిచో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరిత



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** గద్వాల నియోజకవర్గ పరిధిలోని ధరూర్ మండలం నెట్టెంపాడు గ్రామానికి చెందిన పార్వతీ 60,000/- గట్టు మండలం ఆరగిద్ద బోయ గోపాల్ 35,000/-,హిందువాసి నెక్కి నరసింహులు 14,000/- కేటిదొడ్డి మండలం మైలగడ్డ అంకిత 10,000/- పాతపాలెం క్రిష్ణయ్య 60,000/- గద్వాల మండలం లత్తిపురం శరదమ్మ 27,000/- బీరెల్లీ జగదీష్ 44,000/- మేళ్లచెరువు మద్దిలేట్టి గౌడ్ 23,000/- గద్వాల పట్టణంలోని శెరెల్లీ వీధి తాయేరా బీ 11,000/- జమ్మిచేడు సంపతన్న 36,000/- చెక్కులను జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి మంజూరైన చెక్కునులబ్ధిదారురాలుకి అందజేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరిత మాట్లాడుతూ ప్రజాపాలన ప్రభుత్వంలో పేదలకు చేయూత ఇస్తూ ప్రతి లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు ప్రభుత్వ సహాయ నిధి అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ లత్తిపురం వెంకట్రామిరెడ్డి, భాస్కర్ యాదవ్,పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి,సింగిల్ విండో మాజీ చైర్మన్ సీసాల వెంకట్ రెడ్డి,డి.ఆర్. శ్రీధర్, సురేష్, జమ్మిచేడు ఆనంద్,టిఎన్ఆర్ జగదీష్, దౌదర్‌పల్లి గోపాల్ వర్మ,తిమోతి, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి, బాలకృష్ణ నాయుడు, సద్దనోనిపల్లి గోపాల్, మ్యడం రామకృష్ణ,రవీందర్ రెడ్డి,ఎల్కూర్ నర్సిములు, దడవాయి నర్సిములు తదితరులు ఉన్నారు.

## యాదిరెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలువురు

### - శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించిన మోతి ఘనపూర్ ప్రజలు



**బాలానగర్ మేజర్‌న్యూస్:** మోతిఘనపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు యాదిరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం ఈ మేరకు వివిధ పార్టీలకు చెందిన మండల నాయకులు గ్రామస్తులు యువకులు పెద్దలు ఘనంగా శాలువలు పూల మాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామఅభివృద్ధికి పాటుపడుతూ గ్రామంలో అందరిచేత మంచి పేరు సంపాదించుకుంటున్న యాదిరెడ్డి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని గ్రామస్తులకు గ్రామ అభివృద్ధికి మరింత తోడ్పాటు అందించాలని వారు ఆకాంక్షించారు. అదేవిధంగా ఇతర ప్రాంతాలకు చెందిన నాయకులతోపాటు వివిధ పార్టీల నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపితమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు గ్రామ పుర ప్రముఖులు యువకులు మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రధాన రహదారిపై అలుగు పారుతున్నా పట్టించుకోరా...?

- లక్షలాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన కల్వర్టు వృధా!
- ఈ నిర్మాణంతో ఎవరికి ప్రయోజనం..?
- ఇదే రహదారిపై రాకపోకలు సాగిస్తున్న కలెక్టర్, ప్రజా ప్రతినిధులకు కనపడటం లేదా...?
- వనపర్తి ఉన్నతాధికారుల తీరుపై ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేస్తాం
- బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** కలెక్టరేటుకు అతి సమీపంలోనే ఉన్న వనపర్తి- పెబ్బేరు ప్రధాన రహదారిపై అలుగు నీరు పారుతున్నా అధికారులు, ప్రజాప్రతి నిధులు పట్టించుకోవడం లేదని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం వనపర్తి పట్టణం మర్రికుంట సమీపంలో ప్రధాన రహదారిపై పారుతున్న అలుగు నీటిని అక్కడి డ్రైనేజీ వ్యవస్థను, , ఇతర కాలువలను స్థానిక ప్రజలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణంగా కల్వర్టులు, బ్రిడ్జిలు.. కింద నుంచి కాలువలో, డ్రైనేజీలు, తూములో, వాగులో వెళ్తుంటే కడతారని, కానీ పక్కనే కుంట ఉన్నా.. దాని నుంచి ఇటు వచ్చే కాలువను ఏనాడో పూడ్చేసినా.. కాలువ లేకున్నా ...తూము లేకున్నా... వేసవిలో ఏ అత్యవసర పనులు లేనట్లుగా కల్వర్టు నిర్మించి లక్షలాది ప్రజాధనం వృధా చేశారని అధికారుల తీరుపై మండిపడ్డారు.కలెక్టర్, ఎస్పీ, జిల్లాస్థాయి అధికారులు నిత్యం ఇదే రహదారిపై రాకపోకలు సాగిస్తున్నారని, కనీసం కాల్వ లేదని వస్తున్న ఫిర్యాదులపై విచారణ చేసే ప్రయత్నం కూడా చేయలేదన్నారు. మర్రికుంట చెరువు అలుగు పారితే వచ్చే నీరు వనపర్తి-కర్నూలు ప్రధాన రహదారి బీటీ రోడ్డుపై నుంచే మ్మ చెరువులోకి వెళ్తుందని, నిజానికి కల్వర్టు నిర్మాణం ఈ ప్రాంతంలో చేసి ఉంటే బాగుండేది కానీ కొందరు అవగాహన లేని అధికారులు ఏళ్ల క్రితమే మూసుకుపోయిన తూము కాల్వ పేరుతో రెండు ఇళ్ల మధ్యన ప్రధాన రహదారిపై కల్వర్టు నిర్మాణం చేపట్టారని, దీంతో ఎవరికి ప్రయోజనం కలుగుతుందనేది జిల్లా కలెక్టర్ గారు విచారణ జరిపితే నిజానిజాలు బయటకు వస్తాయన్నారు. అభివృద్ధి పేరిట నిర్మించిన కల్వర్టు ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదని, ప్రజా ధనాన్ని వృధా చేసిన ఉన్నతాధికారుల తీరుపై ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ విషయంపై వనపర్తి మున్సిపల్ కమిషనర్, ఆర్ అండ్ బి ఎక్జిక్యూటివ్ ఇంజనీరుతో ఫోన్లో సంప్రదించగా...వారు దాటవేత ధోరణితో సమాధానమిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే గారు వెంటనే స్పందించి...సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకుని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్, ప్రధాన కార్యదర్శి అస్కని రమేష్, మదనాపూర్ మండల కన్వీనర్ నరసింహా యాదవ్, నాగరాజు, నరేందర్ సాగర్, కృష్ణ ప్రసాద్, యశ్వంత్, ధనుష్ గౌడ్ మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కుటుంబ సభ్యుల మొత్తం ఓట్లను ఒకే వార్డులో కేటాయించాలి

### - బిజెపి మండల అధ్యక్షుడు గోపాలకృష్ణ



**ఐజ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల బిజెపి అధ్యక్షులు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఐజ ఎంపీడీవో కు వినతి పత్రం ఇచ్చిన అనంతరం మాట్లాడుతూ రాబోయే స్థానిక సర్పంచ్ ఎలక్షన్లలో ఒక కుటుంబ సభ్యుల మొత్తం ఓట్లను ఒకే వార్డులోనే కేటాయించాలి గతంలో ఒక కుటుంబంలో 9 మంది సభ్యులు ఓటర్లు ఉంటే ఒక వార్డులో పెద్దమనుషులను మరో వార్డులో ముగ్గురు సభ్యులను ఇంకో వార్డులో నలుగురు సభ్యులను ఓటర్లను కేటాయించడం వలన ఆ కుటుంబంలో ఓట్లు చాలా గందరగోళంగా ఉంటుంది అదేవిధంగా గ్రామంలో నిజాయితీగా ఉండే ప్రజా నాయకుని ఎన్నుకునే అవకాశం ఆ కుటుంబ సభ్యులకు అవకాశం ఉండదు మరియు వేర్వేరు వార్డులలో ఓట్లు ఉంటే ఆ కుటుంబ సభ్యుల ఓటర్లను ఇతర నాయకులు ప్రలోభ పెట్టే అవకాశం మెండుగా ఉంటుంది అదేవిధంగా ఒక కుటుంబ సభ్యుల మొత్తం ఓటర్లు ఒకే వార్డులో ఉండడం వలన ఎలాంటి గందరగోళం లేకుండా ఓటు బ్యాంకు పెరిగే అవకాశం ఉంటుంది ఎలక్షన్లలో భాగంగా వచ్చే అధికారులకు మిగతా వారికి ఎలాంటి ఇబ్బందులు ఉండవు కావున రాబోయే స్థానిక సర్పంచ్ ఎలక్షన్లలో గ్రామాలలో ఉండే ప్రతి కుటుంబం మొత్తం ఓటర్లు ఒకే వార్డులో ఉండే విధంగా చూడాలని నిన్న బిజెపి నాయకులు ఎంపీడీవో కి వినతి పత్రం అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్ ఐజ పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ గౌడ్ ఉప్పల బూత్ అధ్యక్షులు ముదిరాజ్ శంకరన్న నరసింహులు తిరుమలేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# గణితంలో విద్యార్థులను తీర్చిదిద్దాలి

### - జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్



**తెలకపల్లి మేజర్‌న్యూస్:** గణితంలో విద్యార్థులను ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు, గురువారం మండల పరిధిలోనికార్వ%శీ%గ ఉన్నత పాఠశాలను సందర్శించారు, 9 10వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ వారి సామర్థ్యాలు పరిశీలించారు, కలెక్టర్ గణితం గురించి బోర్డుపై చిన్న చిన్న ఉదాహరణలు చూపించారు, సులభతరంగా గణితం అర్థమయ్యే విధంగా అవగాహన చేశారు, స్లో రన్నర్స్ విద్యార్థుల పట్ల పదేళ్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు, హాజరు కాని ఉపాధ్యాయులపై కలెక్టర్ ఆరా తీశారు, పాఠశాలకు ఎందుకు రాలేదని వారి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు, మధ్యాహ్న భోజనం పరిశీలించారు, విద్యార్థులకు రోజువారి మెనూ ప్రకారం గుడ్డు అందించాలని చెప్పారు, వివిధ అంశాలపై ఉపాధ్యాయులతో మాట్లాడారు, ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు మురళీధర్ రెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,
నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట, అమ్రాబాద్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757